THE ANDHRA PATRIKA MADRAS.

మద్రాసు ఉమ్మడి రాజధానిగా వుండాలని నగర ఆంధ్రుల సూచన

—6 వ పేజీ

ఆంధ్రపత్రిక

దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానం: భారతప్రతినిధి హెచ్చరిక

—3 వ పేజీ

318574

Regd No M, 1118 సంపుటం 39 సంచిక 213 FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 5-11-1952 వెల 1 అణా హోలీ 0-1-2.

కృష్ణానదీలోయఅభివృద్ధిపథకాలపైతీరిగి ఢిల్లీలో త్రిపక్ష చర్చలు

భారతదేశ ప్రాజెక్టులకు అమెరికా ఆర్థిక సహాయం

అదనంగా రు 18 కోట్లు: అనుబంధ ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, నవంబరు 3 భారతదేశ ఆర్థికాభివృద్ధికై ఇంకా 38 35 మిలియన్ డాలర్లు అనగా దాదాపు 18 3 కోట్ల రూపాయలు అందజేసే ఒప్పందంపై అమెరికాప్రభుత్వ ప్రతినిధులు, భారత ప్రభుత్వ ప్రతినిధులు నేడు సంతకాలు చేశారు

1953 సం॥ జూన్ 30 తేదీతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి ఇండో-అమెరికన్ సాంకేతిక సహకార ఒప్పందంక్రింద కేటాయించిన 45 4 మిలియన్ డాలర్లనుంచి (21 70 కోట్ల రూపాయలు) ఈ ద్రవ్యాన్ని అందజేస్తారు 1952 సం॥ జూన్ 30 తేదీతో అంతమైన ఆర్థిక సంవత్సరంలో అమెరికా భారతదేశానికి 54 5 మిలియన్ డాలర్లు అందజేసింది ఇప్పుడు అందజేస్తున్న 45 4 మిలియన్ డాలర్లతోసహా అమెరికా భారతదేశానికి 99 9 మిలియన్ డాలర్లు అందజేసినట్లవుతుంది

ఈ ఒప్పందంపై అమెరికా పక్షాన అమెరికన్ రాయబారి చెస్టర్ బౌల్స్ భారతదేశమునందలి సాంకేతిక సహకారశాఖ అమెరికన్ డైరెక్టరు క్లిఫర్డు విల్సన్ గారలు సంతకం చేశారు భారతదేశ పక్షమున ఆర్థికశాఖమంత్రి శ్రీ సి డి దేశ్‌ముఖ్, విదేశాంగశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఎన్ ఎన్ హాక్సర్ గారలు సంతకాలు చేశారు

1952 సం॥ జనవరి 5 తేదీన చేసుకున్న ఇండో-అమెరికన్ సాంకేతిక సహకార ఒప్పందానికి ఇది మొదటి అనుబంధమని అంటున్నారు ఈ ఒప్పందము ననుసరించి అమెరికావారు యిచ్చే 38 35 మిలియన్ డాలర్లకు తోడు భారత ప్రభుత్వంకూడా కొంత ద్రవ్యం యిస్తుంది ఇందుకుగాను 1953 సం॥ మార్చి 31 సం॥ నుతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరానికి 65 కోట్ల రూపాయలు ప్రత్యేకించారు ఈ విధంగా యేర్పడిన నిధిని ప్రస్తుత ప్రాజెక్టుల విస్తరణకు, ఈ ఒప్పందము ననుసరించి ఉభయులు అంగీకరించే కొత్త ప్రాజెక్టులకు ఉపయోగిస్తారు

అమెరికా అదనంగా అందజేసే 38 35 మిలియన్ డాలర్లను ఈ ఒప్పందము ననుసరించి ఈ క్రింది పనులకు వినియోగిస్తారు ఇనుము, ఉక్కు, ఎరువుల దిగుమతి, మిడతల సంహార కార్యక్రమాలు, భూగర్భ నీటి పరిశోధన, భూమిలోని రేణువుల లక్షణాల పరిశీలన, యిరిగేషన్, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకు కావలసిన యంత్రసామగ్రి, మలేరియా నివారణ, కమ్యూనిటి ప్రాజెక్టులు పైన పేర్కొనబడిన ఒక్కొక్క ఎవయంపై తరువాత ఒప్పందాలు చేసుకుంటారు

అమెరికా అందజేసే 45 4 మిలియన్ డాలర్లలో మిగిలిన 7 05 మిలియన్ డాలర్లను పరిపాలనా సంబంధము, శిక్షణ సంబంధం అయిన ఖర్చులకున్నూ సాంకేతిక సహాయానికి ప్రత్యేకంగా చేసుకొన్న కంట్రాక్టు ఖర్చులకున్నూ వినియోగిస్తారు అనగా సంస్థీ ఎరువులపరిశ్రమ విస్తరణ దామోదరవ్యాలీ ప్రాజెక్టు నమోనా తయారు చేయడంలో సహాయం చేసినందుకు గరిష్ఠములకు సహాయం చేయడానికి వినియోగిస్తారు

కేంద్ర సంగీత సలహా సంఘ ప్రప్రథమ సమావేశం మొన్న 1 వ తేదీనాడు న్యూఢిల్లీలో జరిగింది. సమాచార శాఖామంత్రి డాక్టరు బి వి కేస్కారుగారు ఆ సమావేశాన్ని ప్రారంభించారు

"మద్రాసు వదులుకున్నందుకు న్యాయమైన పరిహారం ఇస్తాం"

శ్రీ కామరాజనాడార్ ప్రకటన

"ఈ విషయంలో ఆంధ్రతమిళులు సులభంగా రాజీకుదుర్చుకోవచ్చు"

మద్రాసు, నవంబరు 4 "రాష్ట్రవిభజనను ఆంధ్రులు, తమిళులూ సామరస్యంతో పరిష్కరించుకోవచ్చు మదరాసును వదులుకుంటే చిటికెలో ఆంధ్రరాష్ట్రం ఏర్పడుతుంది కావాలంటే ఆంధ్రులు కొత్తరాజధానిని నిర్మించుకోనడానికి సమంజసమైన పరిహారాన్ని కోరవచ్చు ఆవిషయం సర్దుబాటు చేసుకోవచ్చు" అని కాంగ్రెసు కార్యసంఘసభ్యులు కె కామరాజనాడారుగారు ఆంధ్రపత్రిక ప్రతినిధికి చెప్పారు

పండితి నెహ్రూ ఆంధ్రుల, తమిళుల సమష్టి ఒప్పందం అవసరమన్నారనీ, ఆ సామరస్య సాధనకు పొట్టి శ్రీరాములుగారు ఉపవాసం చేస్తున్న ఎంగతిని, ఈ విషయంలో నాడారుగారి అభిప్రాయాన్ని అడుగ్గా వారు పైవిధంగా చెప్పారు కామరాజనాడారుగారు ఇంకా ఇల్లాఅన్నారు "ఆంధ్రరాష్ట్రంసామరస్యంతో రావాలంటే ఆంధ్రులు మద్రాసును వదులుకుంటే చిటికెలో రాష్ట్రంవస్తుంది ఇందునిమిత్తం ఉపవాసాలు, సత్యాగ్రహాలు సాగించడం అనవసరం సమష్టి రాష్ట్రంలో ఉన్నప్పుడు నిత్య పోరు ఎవ్వరికీ మంచిదిగాదు పోరు నష్టం, బాంధవులాభం, రాష్ట్రం ప్రస్తుతం వద్దనుకుంటామా వద్దన్నదాకా ఆ ప్రస్తావన లేకుండా ఉండాలి కావాలనుకుంటామా సులభంగా వ్యవహారం పరిష్కారం కావడానికి సిద్ధంగావాలి కాక, అసాధ్యమైన కోర్కెలు తెలుపుతూ, రాష్ట్రం రాలేదంటూంటే ప్రయోజనంలేదు ఆందోళన చేస్తూ, ఉద్రేకాలు రెచ్చగొట్టుచుంటూ ఉండటం ఎవ్వరికి మంచిదిగాదు"

ఒకే గవర్నరు యాజమాన్యాన, సమష్టి రాజధాని నగరంగా మద్రాసు పట్టణం ఏర్పాటు చేసుకోవాలన్న ప్రతిదన ఆంధ్రులకు శ్రేయస్కరం కాదా అనే ప్రతిపాదనను మూర్తి విగ్గా వాడాలుగారు ఇల్లా అన్నారు. "ఒకే గవర్నరు యాజమాన్యాన, కలసి ఉండామంటారా ఇప్పటి ఏర్పాటు

(2-వ పేజీ చూడుడు)

చేనేత పరిశ్రమకు రక్షణ

అధికార తీర్మానానికి అసెంబ్లీ ఆమోదం

మద్రాసు, నవంబరు 4 అసెంబ్లీలో పరిశ్రమల మంత్రి డాక్టర్ యు కృష్ణారావుగారు చేనేత పరిశ్రమకు కొన్ని రకాల బట్టలను కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించిన తీర్మానాన్ని అసెంబ్లీ సేకు మధ్యాహ్నం ఏకగ్రీవంగా ఆమోదించింది

4-వ తేదీ రెడ్ హిల్స్ నీటిమట్టం 38 75 అడుగులు ఉన్నది నిన్న, మొన్నకూడా ఇంతే ఉన్నది

సూడాన్ సుంచి విదేశసైన్యాలను ఉపసంహరించాలి

బ్రిటిష్ ప్రభుత్వానికి ఈజిప్టు సందేశం

కైరో, నవంబరు 3 సూడాన్‌లో రాజ్యాంగ పరిషత్తు ఎన్నికలు జరగడానికి అధమం ఒక సంవత్సరానికి పూర్వమే సూడాన్‌నుంచి, ఈజిప్టన్ సైన్యాలనూ బ్రిటిషు సైన్యాలను ఉపసంహరించాలని, ఈజిప్టన్ ప్రభుత్వం బ్రిటిషు ప్రభుత్వానికి తెలియజేసింది

కైరోలోని బ్రిటిష్ రాయబారి సర్ రాల్ఫ్ స్టీవన్సన్‌కు ఈజిప్టన్ ప్రస్తుత ప్రధాని నిన్న లేఖ రూపంగా ఒక సందేశం అందజేసినట్లు ఈవేళ యిక్కడ అధికారరీత్యా ప్రకటించబడింది ఆ సందేశంలోని ముఖ్యాంశాలివి

సూడాన్‌కు తన భవిష్యత్తును తాను స్వేచ్ఛగా నిర్ణయించుకొనే అధికారం వుందనీ ఈజిప్టన్ ప్రభుత్వం గుర్తిస్తున్నది. ఇట్టినిర్ణయం జరిగేముందు, ఈ క్రిందజెప్పిన కార్యక్రమాన్ని అమలు జరపవలసి వుంది.

ఒకటి సూడాన్‌కు సంపూర్ణ స్వయం పరిపాలనాధికారం ఇవ్వటం

రెండు సూడాన్‌లో విదేశీ ప్రాబల్య చిహ్నాలన్నిటినీ తొలగించివేసి సూడాన్ ప్రజలు తమ భవిష్యత్తును తాము నిర్బంధంగా యథేచ్ఛాను సారంగా నిర్ణయించుకొనేందుకు అనువైన వాతావరణం కల్పించడం సూడాన్‌కు స్వయం పరిపాలనాధికారాన్ని అప్పగింత చేయడానికి తక్షణమే ఉపక్రమించాలి ఈపని పూర్తి అయిన వెంటనే సూడాన్‌పై ఈజిప్టు బ్రిటన్‌ల సార్వభౌమత్వం పాంతం అంతరించినట్లుగా పరిగణించాలి

సూడాన్ ప్రజలు తమ భవిష్యత్తును గురించి నిర్ణయం అంటూ చేసుకొనే అంతవరకూ గవర్నరు జనరలే సూడాన్‌కు రాజ్యాంగ పరిషత్తుగా అధిపతిగా వ్యవహరిస్తు వుంటాడు అయిదుగురు సభ్యులతో కూడిన కమిషన్ ఒకటి గవర్నరు జనరలుకు పరిపాలనా నిర్వహణలో తోడ్పడుతుంది కమిషన్‌లో ఇద్దరు సూడాన్ ప్రతిని

(2 వ పేజీ చూడుడు)

ఈనెలమధ్యలో ప్రారంభం కాగల అవకాశం

ప్రతినిధులను పంపమని మద్రాసు, హైదరాబాద్‌లకు ప్లానింగ్ కమిషన్ ఆదేశం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, నవంబరు 2 భోస్లాసంఘ నివేదికపై చర్చలు జరపటానికి, కృష్ణా గోదావరి జలాల వినియోగానికి అవసరమయ్యే పరిశోధనలను చేయించే ఏర్పాట్లను నిర్ణయించటానికి, నవంబర్ 15 ప్రాంతాల్లో ఢిల్లీకి తమ తమ ప్రతినిధులను పంపాల్సిందిగా మద్రాసు హైదరాబాదు ప్రభుత్వాలను పంచవర్ష ప్రణాళిక ప్లానింగు కమిషను కోరిందని, కమిషను సభ్యుడు సర్ వి టి కృష్ణమాచారి తెల్పారు

"భోస్లా సంఘం తేల్చాల్సిన ముఖ్యాంశాలు— ఇతర నిర్మాణాలకంటె కృష్ణా పెన్నారు అధికాహారోత్పత్తికి సహాయపడుతుందా, ఎక్కువ లాభకరమా, సాంకేతికంగా నిర్మాణయుక్తమా, మూడు నాలుగేళ్ళలో నిర్మింపబడుతుందా, కాని పక్షంలో ఏ నిర్మాణం మంచిది— అనేకదా ఈ విషయమై భోస్లాసంఘం తమ అభిప్రాయాలను నివేదించిఉంటుంది అని మా విలేఖరి అడగగా, "భోస్లా సంఘం ఒక శాస్త్రీయ నివేదికను సమర్పించింది అది సమగ్రంగాలేదు భోస్లాసంఘానికి అవసరమైన సాంకేతిక వివరాలు లభించలేదని నిన్న ఇచ్చిన పత్రికాప్రకటనలో ఉన్నది" అని సర్ కృష్ణమాచారి సమాధానమిచ్చారు "కృష్ణా పెన్నారు నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక వివరాలను మద్రాసుప్రభుత్వం సేకరించే ఉండిగదా?" అని అడగగా, "ఈ విషయమై వాగ్వివాదం నాకు యిష్టం లేదు నవంబరు 15 ప్రాంతాలలో ఇక్కడకుపచ్చి ఇంక జరపాల్సిన పరిశోధనలనుగురించి, అందుకుఅవసరమయ్యే ఏర్పాట్లనుగురించి మాతో చర్చించమని హైదరాబాదు, మదరాసు ప్రభుత్వాలకు వ్రాశాను అంతే నేను చెప్పగలిగినది" అని సర్ కృష్ణమాచారి తెల్పారు

ఇరాక్ ఎన్నికలు

బహిష్కరణకు 4 పార్టీల నిశ్చయం

బాగ్దాద్, నవంబరు 3 ఇరాక్ ప్రభుత్వం జనరల్ ఎన్నికలను రెండు ఘట్టాలుగా జరపటానికి నిశ్చయించినందువల్ల నిరసనగా, ఇరాక్‌లో నిర్ రాజకీయపక్షాలలో 4 యీవేళ నిశ్చయించినవి

అతివాద జాతీయ పక్షం ఇస్తిక్‌లాల్, యునైటెడ్ పాప్యులర్ పార్టీ, నేషనలిస్టు డెమొక్రటిక్ పార్టీ, ఉమ్మా పార్టీలు ఎన్నికలను బహిష్కరించటానికి నిశ్చయించుకోగా, మాజీ ప్రధాని నూరీ సయ్యద్ పార్టీ అయిన కాన్‌స్టిట్యూషనల్ యూనియన్ పార్టీ మాత్రంపాల్గొనటానికేనిశ్చయించింది

కొరియా సమస్య

పరిష్కారానికి పెరూ ప్రతిపాదనలు.

ఐక్యరాజ్యకార్యాలయం, నవంబరు 4 యుద్ధ విరమణ ఒడంబడికపై సంతకాలు జరిగిన తర్వాత, యుద్ధ ఖైదీల సమస్యను పరిష్కరించే నిమిత్తం ఒక కమిషన్‌ను నిర్ణయించాలంటూ పెరూ ప్రతినిధి డాక్టర్ విక్టర్ బెలాండ్ రాజకీయ కమిటీ సమావేశంలో గతరాత్రి ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు

ఈ కమిషన్‌లో, కొరియా యుద్ధంలో పాల్గొంటున్న ఉభయపక్షాలప్రతినిధులూ కాక ఈ క్రిందివారు కూడా సభ్యత్వం వహించాలని తీర్మానంలో పేర్కొన బడింది -

కొరియా యుద్ధంలో పాల్గొనని ఒక ఆసియా రాజ్యం లేదా ముస్లిం రాజ్యం ప్రతినిధి, యూరప్, ఉత్తర అమెరికా లాటిన్ అమెరికా ఖండాలలోని ఏదో ఒక దేశం తాటూకు ప్రతినిధి ఈ కమిషన్‌కు స్విట్జర్లాండ్ ప్రతినిధి అధ్యక్షత వహించాలి

అమెరికా అధ్యక్షు పదవి ఎన్నికలు కారణంగా రాజకీయ కమిటీ సమావేశం వాయిదా వేయబడింది అందువల్ల ఈ తీర్మానాన్ని గురించి యింకో రెండురోజుల తర్వాతగాని చర్చ ప్రారంభం కాదు

అమెరికా అధ్యక్షపదవి

ఎన్నిక ప్రారంభం

న్యూయార్క్, నవంబరు 4 అమెరికన్ ప్రజలు రెండు పార్టీల పాటు తమ రాజ్యాంగాన్ని నడిపే వ్యక్తిని ఎన్నుకుపేంగుకు నేడు ఉద్యమించారు అమెరికా సంయుక్త రాష్ట్రాలు మొదట ఏర్పడినప్పుడు వున్న పదమూడింటిలో ఒకటయిన మసాచుసెట్స్ రాష్ట్రం మొట్టమొదట వోటింగును ప్రారంభించింది నిన్న అర్ధరాత్రి (అర్ధరాత్రి దాటిన తరవాత 4 వ తేదీ మొదలవుతుంది) ఓటింగు మొదలైంది

అంతర్జాతీయ సమస్యల పరిష్కారానికి మతదృష్టితోపూనుకోవాలి

—డా. రాధాకృష్ణన్ ఉద్బోధ

లండన్, నవంబరు 3 ఇండియా ఉపాధ్యక్షుడు డా॥ రాధాకృష్ణన్ నేటిరాత్రి యిక్కడ ఒక టెలివిజన్ కార్యక్రమంలో పాల్గొంటూ, "రాజకీయ దృష్టితో కాక మతదృష్టితో అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి పూనుకోవాలని విజ్ఞప్తి చేశారు

భయోద్వేగాలకు అనూయాద్వేషాలకూ ఆలవాలంగావున్న అంతర్జాతీయ రాజకీయ రంగంలో ఒక కొత్త వాతావరణాన్ని ప్రవేశపెట్టాలి ధర్మప్రవర్తితి మతి తత్పరత పీట్లవల్ల తప్ప ఇది సాధ్యంగాదు ఇట్టి మతిక దృష్టిగల దేశాలలో ఇండియా ప్రథమగణ్యం అని వేరే చెప్పనవసరంలేదు ప్రపంచం అంతా ఈ ప్రవృత్తిని అవలంబిస్తేనే మనకు భవిష్యత్తులో మోక్షం వుంటుంది కమ్యూనిస్టు దేశాలేమి, ప్రజాస్వామిక దేశాలేమి తమ ఇద్దరిలోను కొంత దోషంవుందని గుర్తించాలి మానవుని నీచప్రవృత్తులను తాము ప్రశంసింప క్షేస్తున్నామేమో అట్లా చేస్తున్నట్లయితే, అది తప్పు అవునా కాదా అని కమ్యూనిస్టులు చితర్కించుకోవాలి

ఇండియా ప్రపంచ రాజకీయాలలోకి కొత్తగా ప్రవేశించింది, ఇతరుల వ్యవహారాలలో అనవసరంగా కలగజేసుకోవడం ఇండియాకు ఏమాత్రం ఇష్టంకాదు ప్రపంచం అంతటా స్వాతంత్ర్యం, వివిధ జాతులమధ్య సామరస్యం ఏర్పడి మానవజాతికి అభ్యుదయ పరంపరాభివృద్ధి కలగాలని మా అభిలాష

ప్రచ్ఛన్న యుద్ధాన్ని గురించి ఇండియా అంత పట్టించుకోటం లేదంటే, ఉత్తరాన రక్షణగా హిమాలయాలు వున్నాయన్న కారణంచేతగాని కాదు ప్రస్తుత వివాదాలను పరిష్కరించుకోవడానికి యుద్ధం పరియైన మార్గం కాదని నా నిశ్చితాభిప్రాయం ప్రపంచంలో ప్రజాస్వామ్యాన్ని సార్వత్రికంగా సంపూర్ణంగా ప్రతిష్ఠితం చేయగల్గినట్లయితే, ఇప్పటి ఈ వివాదాలన్నీ సులభంగా పరిష్కారం అవుతాయని మన నమ్మకం"

కాశ్మీర్‌పై మండలిచర్చ

న్యూయార్క్, నవంబర్ 3: గురువారం రాత్రి 8 గంటలకు భద్రతామండలి సమావేశమై కాశ్మీర్ సమస్యపై చర్చ జరుపుతుందని నేడిక్కడ అధికారరీత్యా ప్రకటించ బడ్డది

ప్రచ్ఛన్న యుద్ధంలో ఇండియా పాల్గొనకపోవడానికి కారణం

—డా॥ రాధాకృష్ణన్ వివరణ

లండన్, నవంబరు 3 ఇండియా ఉపాధ్యక్షుడు డా॥ ఎస్ రాధాకృష్ణన్ ఈవేళ యిక్కడ భారతీయ పత్రికా సంపాదకుల సంఘంవారి ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో ఉపన్యసిస్తూ, ఇండియా విదేశాంగ నీతిని వివిధ దేశాలపట్ల సౌహార్దం నెరపటంగా నిర్వచించారు.

కైరో, నవంబరు 3 విదేశాంగ విధానంలో ఆరబ్ రాజ్యాల నన్నిటినీ ఒక్క తాటిమీద నడిపించగలందులకై, ఈజిప్టు ప్రధాని జనరల్ నజీబ్ నాటి నన్నిటినీ ఒక కూటమిగా లేదా ఫెడరేషన్‌గా సంఘటితి పరచాలని ఉద్దేశిస్తున్నట్లూ, తన ఈ పథకాన్ని గురించి అయిన కైరోలోని ఆరబ్ రాజ్యాల రాయబారులతో సంప్రతింపులు ప్రారంభించినట్లున్నూ ఈజిప్షన్ పత్రికలు ప్రకటించాయి

జనరల్ నజీబ్ ఈ పథకంవల్ల ఆరబ్ రాజ్యాల ఆంతరంగిక స్వాతంత్ర్యం లేశమున్నూ హ్రస్వీకృతం కాదనీ, విదేశాంగ విధానంలో మాత్రమే అది ఏక వాక్యతిగా వ్యవహరించవలసివుంటుందనీ తెలుస్తున్నది ఈ ఆరబ్ దేశాల కూటమియొక్క ఎదేశాంగ విధానం ఒక సుప్రీంకౌన్సిల్ ద్వారా నిర్ధరించబడుతూ వుంటుంది విదేశాంగ విధానాలను ఈ విధంగా సమీకరించుకోవటంవల్ల, ఆరబ్ దేశాల జాతీయాశయాలు కూడా చాలవరకు నెరవేరగలవని నజీబ్ విశ్వాసం

ఆరబ్ రాజ్యాల రాయబారులు జనరల్ నజీబ్ ఈ ప్రతిపాదనకు సుముఖత కనపరచారనీ, ప్రస్తుత ఆరబ్ లీగుకూ, తాను ఇప్పుడు నిర్మించ తల పెట్టిన సుప్రీం కౌన్సిలుకు రెట్టి సంబంధం నెలకొల్పదలచిందీ నివేదిక తయారు చేయవలసిందిగా వారు నజీబ్‌ను అర్థించినట్లు తెలుస్తున్నది

నజీబ్ పథకం త్వరలోనే ఆరబ్ లీగు కౌన్సిలులో చర్చకు పెట్టబడుతుంది పై బుధవారంనాడు ఆరబ్ లీగు రాజకీయ కమిటీ సమావేశంకావాలని జనరల్ నజీబ్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనను ఆరబ్ రాజ్యాల ప్రభుత్వాలన్నీ అంగీకరించాయి. సమావేశం మాజీ ఈజిప్షన్ ప్రధాని అలీ మెహర్ అధ్యక్షతన క్రింద జరుగుతుంది.

అమెరికా అధ్యక్షఎన్నికల్లో స్టీవెన్సన్‌కే విజయావకాశం

సాన్‌ఫ్రాన్సిస్కో, నవంబర్ 4 నవంబరు 4 వతేదీ మంగళవారం నాడు అమెరికా అధ్యక్షు పదవికి జరిగే ఎన్నికల్లో డెమొక్రాటిక్ పార్టీ అభ్యర్థి ఎడ్లాయ్ స్టీవన్సన్‌కే గెలవటానికి ఎక్కువ అవకాశం ఉన్నదని ప్రోగ్రెసివ్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విన్సెంట్ హాలినన్ అభిప్రాయం ప్రకటించాడు ప్రధాన పక్షాలుగా ఉన్న రిపబ్లికన్ పార్టీకు రెండూ పెద్ద వ్యాపారస్తులకు కాసుచేసిన ఆయన విమర్శించారు

హాలినన్‌ను అమెరికన్ కమ్యూనిస్టు పార్టీ బలపరుస్తున్నది

మొత్తం 780 లక్షల వోటర్లలో 530 లక్షల మంది వోటింగులో పాల్గొంటారని భావించబడుతున్నది, హాలినన్‌తోపాటుగా, కాన్‌స్టిట్యూషన్ పార్టి అభ్యర్థిగా జనరల్ మెకార్థరు, సోషలిస్టు అభ్యర్థి, నేషనల్ లేబర్ అభ్యర్థి మొదలైన ఇరవై ఒకరు కూడా పోటీ చేస్తున్నారు

కొత్త అధ్యక్షుడు జనవరి 20 న పదవిలో ప్రవేశిస్తాడు.

నవంబర్ 6 వ తేదీ
ఆంధ్రదేశమంతటా విడుదల

గంటల పంచాంగం

నందన సం॥ కార్తిక బ॥ చవితి
1952 సం॥ నవంబరు 5 బుధవారం
బ॥ చవితి రా 2-22 మృ రా 11-26
వర్జ్యం లేదు.
బ॥ పంచమి నవంబరు 6 గురువారం
గు॥ పంచమి రా 8-36 ఆర్ద్రా రా 1-8
వర్జ్యం ప 8-26 ల 10-9 కు

ఆంధ్రపత్రిక

ఒడలేయని యెనరించిన నరవరం
యుప్రియము తన మనంబున కగు దా
నొరులకు నవనీయకునికి వరాయణము
నరమధర్మవదమల కెంన్-(మహాభారతము)

నందన సం॥ కార్తిక బ॥ చవితి
బుధవారం

భూమిశిస్తు సర్ ఛార్జి

భూమిశిస్తు సర్ ఛార్జి విధించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం సుముఖంగా వున్నట్లు కన్పించదు. తొలినిర్ణయాల్లో కొద్దిసవరణలను చేయడానికి మాత్రం కాంగ్రెసుపార్టీ అంగీకరించినట్లు తెలుస్తున్నది. మొదట అనుకున్న ప్రకారం యాభై రూపాయిలు భూమిశిస్తు చెల్లించేవారిపై గాక నూరురూపాయలు, ఆ పైన భూమిశిస్తు చెల్లించేవారికే ఈ సర్ ఛార్జి వర్తించేటట్లు చేయడానికి మంత్రివర్గం అంగీకరించింది. ఈ మార్పు సౌకర్యాన్ని ఎంతమాత్రము తృప్తిపరచదు. మింజూరు లోక్రిందటి ఆదివారం జరిగిన రాజధాని రైతుమహాసభ తీర్మానాలేమి, ఆ సమావేశంలో రైతు నాయకులు చేసిన ప్రసంగాలేమి ఈ విషయాన్ని విస్పష్టం చేసినవి శ్రీ రంగాగారు ప్రస్తుత భూమిశిస్తు విధానాన్ని పూర్తిగా రద్దుచేసి, అదాయపు పన్ను విధింపు పద్ధతిని అమలుజరపడం న్యాయమని సూచించారు. రాష్ట్రప్రభుత్వం భూమిపై అదనపుపన్నుల విధింపును సంకల్పించినప్పుడే మేమీవిధంగా సూచించియుంటిమి. ప్రస్తుత భూమిపన్ను విధానం పూర్తిగా సంస్కరింపబడవలసి వున్నదని పలుమార్లు హెచ్చరించియుంటిమి.

మింజూరు మహాసభను ప్రారంభించిన రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఓమాండూరు రామస్వామి రెడ్డిగారు ఇట్టిపన్నుల విధింపుకు ఇది సమయంకాదని హెచ్చరించారు. ఏసెస్సులూ లేకుండా సర్ ఛార్జి విధింపు కనిష్ట మొత్తం 250 రూపాయలకు పెంచాలని సూచించారు. అనలుమహాసభవారు ఈ సర్ ఛార్జి విధింపును పూర్తిగా విరమించుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

సర్ ఛార్జి వర్తించే కనిష్ట మొత్తాన్ని యాభై రూపాయిల నుండి నూరు రూపాయిలకు పెంచి తాము ప్రజాభిప్రాయానికి అనుగుణంగా ప్రవర్తించామని ప్రభుత్వంవారు తృప్తి చెందడానికి ఏమాత్రం వీలుగాదు. ఈ మార్పులు ప్రభుత్వ ప్రజాభిప్రాయ పరిగణనా నష్టికిగాక వారి పట్టుదలకు మాత్రమె నిదర్శనములు కాగలవు. సర్ ఛార్జి వర్తింపు మొత్తాన్ని నూరు రూపాయిలకు పెంచినందువల్ల ప్రభుత్వానికి రాగల ఆదాయం ప్రస్తుత వైత్వారీ ప్రాంతంలో 64 లక్షల రూపాయలుమేర నుంచి వుండదు. వైత్వారీ ప్రాంతంగా మారిన జమీందారీ ప్రాంతాన్నిగూడా లెక్కకు తీసుకుంటే మొత్తంగా ఒక కోటి రూపాయిలు రావచ్చునేమో, కాని ఇందువల్ల గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో రాగల పరిణామాలను గమనిస్తే ఈ అదనపు రాబడివల్ల ప్రభుత్వం విశేషంగా పొందగల లాభం ఏమీ వుండదని స్పష్టమౌతుంది.

రాష్ట్రప్రభుత్వ రాబడిని పెంచవలసిన అవసరం కేవలం ఈ ఒక్క సంవత్సరానికి మాత్రమే పరిమితమై లేదు. ఈ సమస్య ఈ ఒక్కరాష్ట్ర ప్రభుత్వాన్ని మాత్రమే ఎదుర్కోవడంలేదు. పంచవర్ష ప్రణాళిక ననుసరించి ప్రతిరాష్ట్ర ప్రభుత్వమూ అరవై, డెబ్బయి కోట్లరూపాయిల ఖర్చును భరించవలసివుంటుంది. ఈ మొత్తాన్ని కేవలం పన్నులను హెచ్చించడంద్వారానే సంపాదించడానికి రాష్ట్రప్రభుత్వాలు ప్రయత్నిస్తే పంచవర్ష ప్రణాళిక అమలు కార్యక్రమం ఒక్క అడుగైనా ముందుకు సాగదు.

రాష్ట్రప్రభుత్వం కేవలం పట్టుదలే, ప్రధానంగా పెట్టుకొనక ఢిల్లీజూరుసభలో రంగారావు స్వామి రెడ్డియార్ గార్లు సూచించినట్లు రాష్ట్ర ప్రభుత్వ పన్ను విధానంగూర్చి సమగ్ర విచారణ జరిపించడం మంచిది. లేదూ కొంత విచారణ జరిపినమీదట శ్రీ సుబ్రహ్మణ్యం కమిటీవారు చేసిన ప్రతిపాదనలు ఆధారంగా ప్రస్తుత బిల్లును సవరించాలి.

మోటారు రవాణాపై అదనపు పన్ను

బస్సుయజమానుల ప్రతినిధి విమర్శ

మదరాసు, నవంబర్ 4. బస్సులు, లారీలపై వేయబోయే పన్నువలన రెండుకోట్లు రావచ్చని అనుకుంటున్నారుగాని వా అభిప్రాయంలో పన్ను లేకుండా ఇప్పుడు ప్రభుత్వానికి వచ్చే మొత్తములోనే కనీసం రెండు కోట్లు తగ్గవచ్చును అని రాష్ట్ర రవాణా పరిపాలనాసంఘ సభ్యుడు శ్రీ వైరామబ్రహ్మంగారు 14 జిల్లాల మోటారు ఆపరేటర్ల ప్రతినిధులసమావేశంలో మాట్లాడుతూ చెప్పారు.

వారింకా ఇల్లాఅన్నారు. యుద్ధానంతరం అయిదేళ్ళవరకు మోటారు యజమానులు విపరీతముగా గణించిన మాట నిజమైనా ప్రస్తుతం వ్యక్తులు నిర్వహించే రోడ్ ట్రాన్స్‌పోర్టుస్థితి క్లిష్టంగావుంది. బళ్ళఖరీదు, విడిభాగాల ఖరీదు, నూనె, పెట్రోలు, టైర్ల ఇతర విభాగములఖరీదు నూటికి 25 వంతులు నిర్వహణఖర్చులు మూడురెట్లు పెరిగిపోయినాయి కొత్తగ వేయదలచిన పన్నును లెక్కకడితే 32 సీట్ల బస్సు 1-కి సాలుకు 2640 లు; లారీకి రు 740 లు పన్నుభారం యెక్కువ అవుతుంది. నిజానికి చాల బస్సులు, లారీలు చివరి త్రైమాసికమునకు కట్టుకో లేక ప్రావిన్షియల్ పన్నును చెల్లించనే లేదు. 1953 మొదట్లో యీ పన్నును అమలుజరిపిన నూటికి 20 బళ్ళు మూలపడవచ్చును అందువలన ప్రభుత్వమునకు రాష్ట్రపన్ను రాకపోవుటయేగాక, పెట్రోలు పన్ను, ఎక్సైజుడ్యూటీలు, నూనెపన్నుల, సేల్సు టాక్సుక్రింద కూడ ఆదాయం పడిపోతుంది అవన్నీకలిసి దాదాపు కోటిన్నరరూపాయి లుంటవచ్చును ఈ పన్నువలన బంగారుగుడ్లు పెట్టే బాతును చంపుకున్నట్లు అవుతుంది

బస్సులకు ఆదాయం 1952 లో మదరాసులో 10 నుండి 12% వరకు, రాయలసీమలో 40% వరకు, పర్తూరు జిల్లాలలో 20 నుండి 30% వరకు తగ్గిపోయింది. పైమెరుగుచూసి అంతా బాగావుందని ప్రభుత్వం భావించటం తప్పు కనుక ప్రస్తుతానికి ఈ బిల్లును వాయిదావేసి రోడ్ ట్రాన్స్‌పోర్టు సర్వీసులపరిస్థితి ఆర్థికస్థోమతుగురించి పరిశీలించు కమిటిని నియమించిన వారి శిఫార్సుల ననుసరించి శ్రేయోరాజ్య స్థాపనే పరమలక్ష్యంగాగల ప్రభుత్వమునకు వారివంతు చెల్లించుకొనుటకు బస్సుయజమానులు ఎప్పుడూ సంసిద్ధంగానే ఉన్నారని అన్నారు.

కాంగ్రెసుపార్టీ నిర్ణయం

మద్రాసు, నవంబరు 4: మద్రాసు శాసనసభల కాంగ్రెసు పక్షంవారు బస్సు యజమానుల ఆదాయంలో రూ 1 కి వసూలు చేయదలచిన అణా సర్చార్జిని 9 పైసలకు తగ్గించడానికి నిర్ణయించారు. లారీలపై సర్చార్జిని రూపాయికి అణానుంచి అర్ధణాకు తగ్గించడానికి నిశ్చయించారు.

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తిన నిబంధనలు

అసెంబ్లీలో ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానం

మదరాసు, నవంబరు 4. మదరాసు అసెంబ్లీ యీ దినం స్పీకరు శ్రీ డే శివషణ్ముగంపిళ్ళ గారి అధ్యక్షతన సమావేశమైంది. ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కే కృష్ణగౌడు ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెబుతూ ప్రభుత్వోద్యోగులు తమ కష్టనిష్ఠురాలను పై అధికారులకు అమీంచేసి పరిష్కరించుకోవలసినదేగాని శాసనసభ్యులవంట బయటి రాజకీయవాదుల సిఫార్సులు మద్దతుద్వారా సాధించటానికి ప్రయత్నించడం ప్రభుత్వోద్యోగుల ప్రవర్తన నిబంధన 24 కు వ్యతిరేకమౌతుందని అన్నారు ఈ నిబంధన 1935 ఇండియాప్రభుత్వ చట్టంనాటికాలంనుండి అమలులో నుంటున్నదని ఉద్యోగులు బయటవారి సిఫార్సులమూలాన తమ కోర్కెలను సాధించుకొనేందుకు అవకాశ ముసగెట్టయితే ఉద్యోగులలోనే యితరులకు నష్టం కూడా కలగడం సంభవముకనని దాని వల్ల పరిపాలన సౌవాష్టనికి భంగం కలుగవచ్చునని చెప్పారు

1935 సం॥ చట్టం కాలరోషం పట్టికొత్త రాజ్యాంగ చట్టంలో ప్రజలకు ప్రాతిపదిక హక్కు లేర్పడి యున్నప్పుడు సంగతి ప్రభుత్వానికి తెలియదా యని ఒకసభ్యుడు తెలుగులో ప్రశ్నించాడు ముఖ్యమంత్రి నోటీసు కావాలన్నారు.

శ్రీ పి వెంకటేశ్వరులు పాతనిబంధనలనే అంటపెట్టుకొని ఉండేబదులు కొత్తనిబంధనలను అమలుపరుచు ప్రభుత్వం తలపెట్టుదా?

స. పనుకట నిబంధనలు బాగానే ఉన్నవి.

శ్రీ నాగిరెడ్డి పూర్వపు బ్రిటిష్ పరిపాలనాకాలం నిబంధనలను మార్చడం అవసరంకాదా?

న. ఆ కాలంలో శాసనసభ్యుల జోక్యం యిపుడున్నటులేదు

శ్రీ వి. వి. రామస్వామి నాడార్. ప్రభుత్వోద్యోగు లెక్కడైనా అక్రమశిక్షలకు గురిఅయితే అట్టి సందర్భాలను శాసనసభ్యులు ప్రభుత్వంవారి దృష్టికి తేవడంలో తప్పేమున్నది?

స: ఆఫీసులలోగల లోటుపాట్లను శాసనసభ్యులు ప్రభుత్వందృష్టికి తేవడం తప్పని చెప్పడంలేదు. అయితే ప్రత్యేకవ్యక్తులు బయటివారి సిఫార్సులతో తమపై ఉద్యోగుల నిర్దయకులను మార్పించుటకు పూనితే యితర ఉద్యోగులకు కొంతవరకు నష్టం కలుగవచ్చునే ఉద్దేశ్యంతో యీ నిబంధన అనుసరింపబడుతున్నది.

ఎలమంచిలి పంచాయితీబోర్డు రద్దు

విశాఖపట్నంలో ఎలమంచిలి పంచాయితీబోర్డు 9 సందర్భాలలో తమ అధికారములను దుర్వినియోగం చేసిన కారణమున ఆ బోర్డును రద్దుచేస్తూ స్థానికసంస్థల ఇన్‌స్పెక్టరు మునిపల్ చట్టం సెక్షన్ 48 (1) క్రింద తనకుగల అధికారములను పురస్కరించుకొని ఉత్తరవు చేశారు. బోర్డును రద్దుచేయడన్యాయం కాదని ప్రభుత్వానికి విజ్ఞప్తి వచ్చియున్నదని, ఆ విజ్ఞప్తిని స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు పరిశీలించి ప్రభుత్వానికి రిపోర్టు చేయమని అడిగియున్నదని ఆ రిపోర్టు అందిన మీదట విజ్ఞప్తివిషయం ప్రభుత్వం చర్య తీసుకోగలదని స్థానిక పరిపాలనా మంత్రి శ్రీ యస్. శంకరరెడ్డిగారు శ్రీ బాపునాయుడుగారి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

శ్రీ సి వి. కే రావు.-ఆ బోర్డును ఎప్పుడు రద్దు చేశారు తమ అనుకూలంగా లేని బోర్డులను రద్దు చేయడం ప్రభుత్వ విధానమా?

మంత్రి -నోటీసు బోర్డు అపీలు ఎప్పటికి పరిష్కారం చేస్తారని శ్రీ గొతు లచ్చన్న గారు అడిగారు స్థానిక సంస్థల ఇన్‌స్పెక్టరు నుండి రిపోర్టు అందినమీదట జరుగునని మంత్రిగారు చెప్పారు.

శ్రీ కే వినాయకం.- అపీలు పరిష్కార మయ్యేవరకు రద్దు ఉత్తరువు ఆపి ఉంచుతారా?

స -రద్దు ఉత్తరువులు ఆపియుంచాల్సిన అవసర మున్నట్లు ప్రభుత్వం భావించుట లేదు.

ముందడుగు నాటక నిషేధం

ముందడుగు నాటకం విద్వేషపూరితంగా నున్నదని అభిప్రాయంతో ప్రభుత్వంవారు 1946 లో నిషేధించారని న్యాయశాఖా మంత్రి శ్రీ కుట్టి కృష్ణన్ నాయర్ గారు శ్రీ వి రామారావు ప్రశ్నకు బదులు చెప్పారు.

శ్రీ పి వెంకటేశ్వరులు ఆ నాటక ప్రదర్శనమును పూర్వమంత్రివర్గంలో మంత్రులుకూడా చూచి మెచ్చియుండే సంగతి ప్రభుత్వానికి తెలుసా?

స ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం. మాజీ ఆర్థికమంత్రి ఆదరణక్రింద పై నాటకం ప్రదర్శింపబడ్డ సంగతి తెలియదా?

స నాకు తెలియదు

శ్రీ కె గోపాలన్: పోలీసు రిపోర్టు మీద ఆధారపడే యీ ఉత్తరువు చేసినారా?

స: నేనుకూడా ఆ నాటకం తర్జుమాను చదివాను. అది విద్వేష ప్రపూరితముగా నున్నదనియే నాకు తట్టినది.

శ్రీ ఎం. హనుమంతరావు: మంత్రిగారు చదివిన ఆ నాటక తర్జుమా ప్రతులను సభవారందరికి పంచిపెట్టారా?

స: ప్రత్యేక ప్రశ్న వేయండి.

మాఘమినాటకం కూడా విద్వేషపూరితముగా నున్నదనే భావనతో 1948 లో ఆ నాటక ప్రదర్శనములు నిషేధింపబడ్డవని మంత్రిగారు మరో ప్రశ్నకు సమాధానంగా తెలిపారు

జగ్గయ్యపేటకు నీటిసప్లయి స్కీము

జగ్గయ్యపేటకు నీటిసప్లయి స్కీము పరిశీలన మొదలుపెట్ట మూడేండ్లు కావచ్చినదని పరిశీలన త్వరలో పూర్తికాగలదని ప్రభుత్వం ఆశిస్తున్నదని ఆరోగ్యమంత్రి శ్రీ ఎ బి శెట్టి గారు శ్రీ వంకటేశ్వరులుగారు వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ఎలమంచిలి బర్తా కాందిశీకుల సంఘ విజ్ఞప్తి

ఎలమంచిలిలోని కాందిశీకుల సహకారసంఘం అక్రమ పరిపాలన విషయమై ప్రభుత్వానికి విజ్ఞప్తి అందియున్నదని దానిని ప్రభుత్వం పరిశీలిస్తోందని పరిశ్రమల మంత్రిగారు శ్రీ గొతు లచ్చన్నగారి ప్రశ్నకు బదులుగా చెప్పారు

మునగాలలో ప్రభుత్వ ఆసుపత్రి

నందిగామ తాలూకా మునగాలలో 1-1-49 వ తేదీనుండి ప్రభుత్వ ఆసుపత్రి లోకలుఫండ్ స్థలంలో తాత్కాలికంగా నుంటున్నదని దానికి శాశ్వతమైన భవన నిర్మాణం చేయటానికిఆలోచన జరుగుతున్నదని ఆరోగ్య మంత్రి గారు శ్రీ పి వంకటేశ్వరులు ప్రశ్నకు బదులుగా చెప్పారు.

శాశ్వతభవనం యిపుడు కడతారని శ్రీ వెంకటేశ్వరులు గారు తెలుగులో అడగ్గా మంత్రిగారు నోటీసు కోరారు

హరిజనుల చేనేత సహకార సంఘాలు

రాష్ట్రంలో ప్రత్యేకంగా 64 హరిజనుల చేనేత సహకారసంఘాలున్నవని సహకారశాఖామంత్రి శ్రీ డి.సంజీవయ్యగారు శ్రీ పి వెంకటసుబ్బయ్య ప్రశ్నకు సమాధానంగా తెలిపారు.

శ్రీవెంకటసుబ్బయ్యగారు - ప్రొద్దుటూరు జమ్మలమడుగులలో యిట్టి సహకారసంఘాలు స్థాపించవలసిన అగత్యము చాలాఉన్నదిగనుక ప్రభుత్వం అందుకు పూనుకొంటుందా?

స - ఆ విధంగా అక్కడివారు కోరితే ప్రభుత్వం చర్యతీసుకోగలదు

డిప్యూటీ కలెక్టర్ల సరాసరి నియామకాలు

డిప్యూటీ కలెక్టరులను సరాసరిగా నియమించే పద్ధతిని మా వేలలోచన ఏమీ లేదని రిపబ్లిక్ మంత్రి శ్రీ మాణిక్యవేలు నాయకరుగారు శ్రీ జి రామారావు ప్రశ్నకు బదులుగా చెప్పారు.

శ్రీ జి. రామారావు:- సామాన్య ప్రతిభగలవారిని సరాసరి డిప్యూటీ కలెక్టరులుగా నియమించడంవల్ల వారికి పనిసరిగా తెలియకపోవడమే గాకుండా సర్వీసులోనుండే అనుభవజ్ఞులు పైఉద్యోగాలు బడసే అవకాశం కూడా లేకపోతున్నది. గనుక యీ విధానం మారుస్తారా?

స:- నోటీసు.

ప్రభుత్వంవారిపుడు ఒక డిప్యూటీ కలెక్టరును సరాసరిగా నియమించినారని ఇద్దరికి ఉద్యోగం ప్రమాదమను ఇచ్చారని మరొకప్రశ్నకు సమాధానంగా మంత్రిగారు తెలిపారు

ఫారెస్టర్ల మార్పు

ఫారెస్టర్లు తిక్కువజీతాల వారగుటవల్ల వారిని ఎక్కువజీతాలుగల ఒక సర్కిలులో ఒకచోటినుండి వేరేస్థలానికి మారిస్తే వారికి కష్టమౌతుందని అట్టి ఫారెస్టర్లను ఒక జిల్లాలో నే మార్చేపద్ధతి అనుసరించడం మంచిదికాదాయని శ్రీ పి. వెంకటసుబ్బయ్యగారు అడగ్గా వ్యవసాయశాఖా మంత్రి ఆ విషయం ఆలోచిస్తామని అన్నారు

ఒక ప్రశ్నసందర్భంలో శ్రీ నాగిరెడ్డిగారు రిపబ్లిక్ మంత్రిగారిని తమిళ భాషలో ప్రశ్నించగా ఆయన తెలుగులో సమాధానం చెప్పినపుడు సభవారందరూ నవ్వారు

బ్రిటన్‌కు ఈజిప్టు సందేశం

(1-వ పేజి తరువాయి)

ధులూ, ఒక ఈజిప్టు ప్రతినిధి, ఒక బ్రిటిషు ప్రతినిధి, ఒక భారతీయుడు గానీ, లేదా ఒక పాకిస్తానీయుడు గాని సభ్యులుగా వుంటారు. ఈ కమిషన్ నియామకం ఈజిప్టు ప్రభుత్వం పేరు మీదుగా జరుగుతుంది. కమిషన్ చేసే తీర్మానాలను గవర్నరు జనరలు శిరసావహించాలి

ఏదైనా తీర్మానం తనకు నచ్చకపోతే గవర్నరు జనరల్ ఆవిషయాన్ని ఉభయ దేశాల ప్రభుత్వాలకు (ఈజిప్టు బ్రిటన్) తెలియజేయాలి.

ఈజిప్టు బ్రిటిష్ ప్రభుత్వాలు ఏకగ్రీవంగా ఏదైనా తీర్మానాన్ని త్రోసిరాజంటే తప్ప, గవర్నరు జనరలు వాటిని అమలు జరపవలసిందే.

3 గురు నూడాన్ ప్రతినిధులూ, ఒక ఈజిప్టన్, ఒక బ్రిటిష్, ఒక అమెరికన్, ఒక భారతీయుడు లేదా ఒక పాకిస్తాన్‌తో కూడిన మిశ్రమ సంఘాన్ని కూడా ఒకదానిని గవర్నరు జనరలు నియమించాలి. భారతీయుడు గాని లేక పాకిస్తానీ గాని సంఘానికి అధ్యక్షత వహించాలి ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిపించే బాధ్యత ఈ సంఘం మీద వుంటుంది.

ఈ మిశ్రమ సంఘం ప్రతి నియోజకవర్గంలోను ఎన్నికలు సర్వపక్షీంచే నిమిత్తం సబ్ కమిటీలను నియమించాలి."

నాడార్ ప్రకటన

(1 వ పేజీ తరువాయి)

భేదముగా ఉంటుంది విడిపోయి ఒకే గవర్నరును పెట్టుకోవడం అవసరం ఉభయులకు పొరపొచ్చాలు వచ్చినాయని విడిపోతామంటూ ఒకేచోట కలిసిఉంటామంటే మంచిదిగాదు ఒకేచోట రాజధాని పెట్టుకుంటే ఇంకా తగవులు ఎక్కువ అవుతాయి కలసిఉంటామంటే పూర్తిగా కలసి ఉండవచ్చు విడిపోతే ఎవరి రాజధాని వారు పెట్టుకొని వ్యవహరించాలి"

మద్రాసునుగూర్చి లిగాదా ఊన్నప్పుడు మధ్యవర్తిత్వానికి అంగీకరించగూడదా అనగా తమిళులు అందుకు ఎన్నడూ ఒప్పుకోరనీ, ఇద్దరూ ఒప్పుకున్నప్పుడే మధ్యవర్తి సంగతి వస్తుందనీ అన్నారు

చీఫ్‌కమిషనర్ రాష్ట్రంగా చేయడాన్నిగూర్చి ప్రస్తావించగా నాడారు గారు ఇల్లాచెప్పారు "చీఫ్‌కమిషనరు రాష్ట్రంగా చెయ్యడానికి తమిళులు అంగీకరించరు అది తమిళులకు చెందాలో, ఆంధ్రులకుచెందాలో తేలాలి గాని, చీఫ్‌కమిషనరు రాష్ట్రంగా ఎన్నటికీ కానివ్వరు."

ప్రజాభిప్రాయసేకరణను గూర్చి నాడారుగారు ఇల్లాఅన్నారు "ప్రజాభిప్రాయసేకరణ చేస్తే అది తమిళులకు చెందగలదని మాకు నమ్మకం వున్నది ప్రజాభిప్రాయం తీసుకోవాలంటే సమాజంగా ఉద్యమాలూ తీవ్ర ప్రచారము, విద్వేషకరమైనదీగూడా జరగవచ్చు అది ఇరువర్గాలకు మంచిదిగాదు. ప్రజాభిప్రాయసేకరణవచ్చినా అది తమిళరాష్ట్రంలో చేరవలెనా, ఆంధ్రరాష్ట్రంలో చేరవలెనా అన్నదే తేలవలసి ఉన్నది. చీఫ్‌కమిషనరు రాష్ట్రం లేక ప్రత్యేకరాష్ట్రం కావాలనడానికి మేము అంగీకరించలేము పైపెచ్చు ఈసమస్యను పామరధ్యంతో పరిష్కరించు కోమంటున్నారు. అది ఎవరోఒకరు పుచ్చుకొని బాధ్యతస్వీకరించాలిగాని, నీకూవద్దు నాకూ వద్దనడం సబబుగాదు అంటే ఒకరిపై ఒకరికి విశ్వాసం లేదన్నమాట పరస్పర విశ్వాసంతో, స్నేహంతో పరిష్కారం చేసుకోవాలంటూ, పరస్పర అనుమానాలకు చివరకు దిగుతున్నామన్న మాట ఆంధ్ర తమిళరాష్ట్రాలు రెండు స్వతంత్ర రాజ్యాలు కాబోవటం లేదు ఆంధ్రులు, తమిళులు భారతయూనియన్‌లో అంతర్భాగంగా ఉండదలచుకున్నారు. అటు కొందరు తమిళులు, ఇటు కొందరు ఆంధ్రులు ఉండవచ్చు వారివారి హక్కులను ఆయా ప్రాంతాలవారు రక్షించగలరు. ఆ నమ్మకం ఉండాలి పరస్పరవిశ్వాసం లేకపోతే లాభంలేదు."

తమిళులకన్న తెలుగీతరుల సంఖ్య అధికమనీ, బహుభాషా ప్రాంతాలను కేంద్రం ప్రత్యేక రాష్ట్రాలుగా చేస్తామంటే మీరు ఏమి చేస్తారు? అనగా నాడారుగారు ఇల్లా అన్నారు.-"మేము ఒప్పుకోము. ఎదిరిస్తాము. బొంబాయి పూర్తిగా మహారాష్ట్రప్రాంతం గనుక మహారాష్ట్రులకు చెందాలి. అల్లాగే మద్రాసు తమిళులకు చెందాలి కలకత్తా వంగప్రాంతంలోనిదే గనుక ఈ సమస్యలేదు. అందువల్ల ప్రత్యేకరాష్ట్ర ప్రశ్నరానేరాదు, ఢిల్లీ విషయం వేరు. ఇది వరకే ఏర్పాటు జరిగిఉన్నది.

పరిహారం

మద్రాసు నగరం ఆంధ్రతమిళ కృషివల్ల, సంపదవల్ల వృద్ధిఅయినది గనుక ఉభయులకుగల హక్కువల్ల భాగస్వామ్యం అవసరమనే అభిప్రాయాన్నిగూర్చి నాడారుగారు ఈ విధంగా చెప్పారు.-"మద్రాసు నగర సౌభాగ్యం సమష్టి సంపదవల్ల కృషివల్ల పెంపొందిందని అంగీకరిస్తాము అందుకే ఆంధ్రులు విడిపోయేటప్పుడు వేరే రాజధాని కట్టుకోవడానికి సమంజసమైన పరిహారం అడగవచ్చు. ఉభయులూ సర్దుబాటు చేసుకోవచ్చు అది సబబు. అంతేగాని అసాధ్యమైన ప్రతిపాదనలు తిరస్కార భర్తనలతో కాలం గడపడం ఎవరికీ యోగ్యంగాదు."

కోటి రూ॥లు పుచ్చుకోపోవడం సమంజసమా అని ప్రశ్నింపగా ఆ విషయమై ఉభయులు సర్దుబాటు చేసుకోవచ్చు నన్నారు

ప్రాజెక్టులు

మద్రాసు ఆంధ్ర రాజధానికాగూడదంటూ కృష్ణనీరు మద్రాసుకు రావాలనడం సబబా అనే వారి దృక్పథాన్నిగూర్చి అడ్గగా నాడారుగారు ఇల్లా అన్నారు.

"మద్రాసు ఆంధ్రులకు పోకూడదంటూ కృష్ణనీళ్లు మద్రాసుకు కావాలనడం ఏమి సబబు అని ఆ ప్రాంతీయులు ప్రశ్నించడం సబబే అది మానవ వైజం. కృష్ణలో నీళ్లులేనిదే ఆ ప్రాంతీయులను ఎండగట్టి ఇమ్మనడం లేదు. కృష్ణలో నీళ్లులేకపోతే పుష్కలంగా జలంఉన్న గోదావరి జలాలను కృష్ణలోకి తేవచ్చు అందుకు సమగ్ర, సమన్వయ పథకాన్ని వినియోగించుకోవచ్చు ఆ జలాలు దక్షిణాదికి ఎంలివరకు తీసుకు పోవచ్చో అంతివరకు తీసుకు వెళ్లవచ్చు

ఆంధ్ర రాష్ట్రం విడిపోయినా ఈ కృష్ణా గోదావరి ప్రాజెక్టుల ఖర్చులు ఆంధ్రులూ, తమిళులూ ఉభయులూ అచ్చుకుంటామని, కేంద్రాన్ని సహాయం చెయ్యమనీ అర్థించవచ్చు మనం ప్రస్తుతం కలసి ఉన్నాము. మనం కలసి ఉండలేమన్నప్పుడు, విడిపోయినప్పుడు సామరస్యంగా, స్నేహంగా ఉండేటు వర్తించాలి. మనం ఇరుగు పొరుగు రాష్ట్రాలుగా ఉంటామని మురవరాదు. అల్లాంటప్పుడు రాష్ట్రి చెబుతున్నాను."

మరణ సుంకాల బిల్లు

నేడే పార్లమెంటులో ప్రతిపాదన

న్యూఢిల్లీ, నవంబరు 3

నవంబరు 5 వ తేదీనాడు పార్లమెంటు సమావేశం ప్రారంభమైనప్పుడు తొలి రెండురోజులూ ఎస్టేటు పన్నుల బిల్లును గూర్చి చర్చకు కేటాయించబడిగల వని, ప్రస్తుతం పార్లమెంటు ఎజెండానుబట్టి తెలుస్తున్నది

బిల్లును ప్రతిపాదించి, దాన్ని పార్లమెంటుసభ్యులకు ఇచ్చి అనంతరం సెలెక్టుకమిటికి పంపుతారని అంతా భావిస్తున్నారు

సెలెక్టు కమిటీవారు ఈ బిల్లును గూర్చి తమ నివేదికలను ఈ సమావేశం ముగియకముందే సమర్పించవలసి గూడా వుంటుంది ఎందుచేతనంటే, బడ్జెటు సమావేశానికి ఈ బిల్లును పార్లమెంటు చేత ఆమోదింపజేయాలని ప్రభుత్వం భావిస్తున్నది పార్లమెంటు ఈ సమావేశం అక్టోబరు 19 నాటికి ఆఖరవుతుంది

ఈ 45 రోజుల సమావేశంలోను పార్లమెంటు తూర్పు బెంగాలుసమస్య, కాశ్మీర్ సమస్య, ఆహారధాన్యాల కంట్రోలు రద్దు మొదలైన ముఖ్యవిషయాలనుగూర్చి చర్చించవచ్చు నని కుంటున్నారు అనధికార తీర్మానాలకు ఒక్కరోజును మాత్రమే కేటాయించినా, సభ్యులు చిత్రవిచిత్రాలయిన అనేక తీర్మానాలను ప్రతిపాదించడానికి నోటీసులను ఇచ్చారు సర్దార్ హుకుంసింగ్ తీర్మానం పిటిల్లో ముఖ్యంగా కన్పిస్తున్నది భారతదేశంలో రాష్ట్రపతి దగ్గరనుంచి, పోలీసు కమిషనర్ దాకా వున్న రాజ్యోద్యోగిబృంద ఆస్తివైనాలను పరిశీలించడానికి ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయవలసిందని ఈ తీర్మానం కోరుతున్నది వీరిలో ఎవరైనా స్వంతంగా ఒక మనిషి సంపాయించగల ఆస్తికన్నా ఎక్కువ ఆస్తి వున్నట్లు తేలితే పక్షంలో అట్టివారిని శిక్షించాలనిగూడా ఈ తీర్మానం సూచిస్తున్నది

సర్దార్ ముకుంసింగ్ ఇంకో తీర్మానానికిగూడా నోటీసు ఇచ్చారు ఎన్నికలయినాగాని, నియమింపబడిగాని, పెద్ద పెద్ద ఉద్యోగులు వహించే వారంతా తమ ఆస్తుల వైనాన్నిగూర్చి ప్రకటించాలి వీరి ఆస్తుల యాజమాన్యాన్ని రిజర్వు బ్యాంకుకు అప్పగించాలి అని ఈ తీర్మానంలో ఆయన కోరుతున్నారు

విదేశాంగ విషయాలను గూర్చి ఒక్క తీర్మానం వుంది ఫ్రాన్సు, పోర్చుగల్‌కు అరుకలెల వ్యవధి పెట్టి, ఆ లోపల ఇండియానుంచి వదిలిపోవలసిందని శ్రీముఖం పంపవలసిందిగా ఈ తీర్మానం కోరుతున్నది.

మిల్లుసడ్డలమీద పన్ను వేసి, ఖాదీ పరిశ్రమకు ప్రోత్సాహం కల్పించేందుకు వీలుగా ఒక బిల్లును యీ సమావేశంలో ప్రవేశపెడతారు ఇదిగాక కొబ్బరి కమిటీ బిల్లు, నూనె గింజల కమిటీబిల్లు, శిష్టస్మృతి విధాన సవరణ బిల్లు గూడా ప్రతిపాదితాలు అవుతాయి. పౌరసత్వం బిల్లునుగూడా ఈ సభలో ప్రవేశపెట్టవచ్చు.

ఈ సమావేశంలో ప్రశ్నోత్తరాల కాలం గూడా ఉత్సాహవంతంగా వుండేటట్లు కన్పిస్తున్నది. అప్పుడే సభ్యులు 1600 ప్రశ్నలకు యిచ్చిన నోటీసులు వచ్చి వున్నారు.

మైసూరులో క్షామ ప్రాంతాల పరిశీలన

బెంగుళూరు, నవంబరు 3 మైసూరు సంస్థానంలోని క్షామప్రాంతాలను పరిశీలించడానికిన్నీ, సాగు నీటిపారుదల ప్రణాళికలను తనిఖీ చేయడానికిన్నీ శ్రీంగేరి వెంకట రామమూర్తిగారి నాయకత్వంక్రింద భారతప్రభుత్వం వారు నియమించిన ఉన్నతాధికారుల సంఘం నిన్నటిదినం ఇక్కడికి వచ్చింది

ఈసంఘంలో ఆర్థికమంత్రివర్గానికి చెందిన సంయుక్తకార్యదర్శి యస్ జి భావే, ఆర్థికశాఖ సహాయ కార్యదర్శి యస్. సి ఘోష్, సెంట్రల్ వాటర్ పవర్ కమిషన్ డైరెక్టరు ఆర్ డి ధీర్, ఆహార వ్యవసాయశాఖల సహాయ కార్యదర్శి టి. ఎస్. కృష్ణమూర్తి, వాణిజ్య పరిశ్రమలమంత్రివర్గంలో స్పెషల్ డ్యూటీమీద ఉంటున్న బి కె హోసాల్, ప్లానింగు కమిషన్ రీసర్చి ఆఫీసరు యస్ బి రాఘవన్ గార్లున్నారు

వీరంతా ఇవాళ మైసూరు ప్రభుత్వాధికారులను కలుసుకొని ముచ్చటించారు సంస్థానంలో 3 రోజులు పర్యటించి, ఇక్కడి సంగతిసందర్భాలు పాకల్యంగా తెలుసుకొని, తరవాతరం వీరంతా మద్రాసుకూ,

విజయవాడ పురపాలక సంఘ అధ్యక్షుడు పదవినుండి విరమించబోతున్న డాక్టరు తెన్నేటి చలపతిరావుగారి గౌరవార్థం అక్టోబరు 31 వ పౌరజన సమితివారు ఏర్పాటుచేసిన సమావేశం. నిలుచొనియున్న చలపతిరావుగారి మెడలో మున్నది వారికి బహూకరింపబడిన సువర్ణపతకం. ఆ ప్రక్కన కూర్చొన్నవారు సభకు అధ్యక్షత వహించిన తెన్నేటి విశ్వనాథంగారు.



మీరుతలో పర్ కట్టమంచి రామలింగారెడ్డి కళాశాల భవనముల ప్రారంభోత్సవం ఈనెల 28 వ తేదీని ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ వి. ఎస్. కృష్ణగారిచే జరపబడినప్పుడు కళాశాల పాలకవర్గం వారితో కలిపితీయబడిన ఛాయాపటం. ప్రోఛాన్సలర్ శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు ఉత్సవముల కధ్యక్షతవహించారు.

ఖండ కావ్య లక్షణాలు

విద్వాన్ విశ్వం ప్రసంగం

మద్రాసు, నవంబరు 3: భాషాసేవ సమితి యామజామాన్యాన నిన్న సాయంకాలం తిరువల్లిక్కేణి టి. కె. కె. ఎస్. ఎస్. వైశ్యాచారిటీస్ హాలులో సాహిత్యగోష్ఠి జరిగింది. విద్వాన్ విశ్వంగారు 'ఖండకావ్యం' అనే విషయాన్ని గురించి ముచ్చటించారు.

గోష్ఠి ప్రారంభంలో శ్రీ టి. రామచంద్రగారు విద్వాన్ విశ్వంగారిని పరిచయంచేశారు. విశ్వంగారు కాశీ విశ్వవిద్యాలయంలో ఖండ కావ్యాలనుగురించి రెండు సంవత్సరాలపాటు పరిశోధన జరిపారని తెలియజేశారు.

తర్వాత విశ్వంగారు ప్రసంగిస్తూ, ఖండకావ్యాల పుట్టుక ఋగ్వేదంలోని ఉపాగతి, యమయమి సంవాదం వంటి వాటినుంచే ప్రారంభమయిందని తెలిపి క్రిందివిధంగా అన్నారు.

"పాశ్చాత్యులలోటెని లిరిక్" అన్నారు. 'లైర్' అనే వాద్యంమీద పాడడానికి వీలుగా రచించబడిన గేయరూపరూపరచరి లిరిక్ షేల్లీ మున్నగు కవులు లిరిక్ రచనాసంప్రదాయాన్ని పెంపొందించారు.

కవిత్వం ఆత్మీయంగా అయినప్పుడు పెలువడినగాథా యింపైన శతిశతంటి ముక్తకాలను హాలని వంటివారు కొందరు ఏర్పరిచారు. ఒకభావములోని కవిత్వాన్ని అనువదించడం సాధ్యంకానిది. మూలంలోనిజిగిని తెచ్చే అనువాదం పునస్సృష్టి వంటిది."

బద్ధకావ్యం మనదానికావ్యత్వంలో ఖండత్వం మాత్రమేనని చెబుతూ తెనుగు దేశంలో ఖండకావ్యాలు భావకవిత్వంగా గత శతాబ్దిలో దేశభక్తితో ప్రారంభమైస్త్రీలస్థానం ఉన్నతేనునే భావం ప్రబలిన తర్వాతమార్పులు తెచ్చుకొన్నదని భావకవిత్వం వల్ల భాషలో కొత్తపదరచన, ఛందస్సులో మార్పు వచ్చాయన్నారు. తర్వాత శ్రీశ్రీయుగంబయలు దేరిందని ఆయన చాల ప్రాంతవర్గాలను వస్తువుగా రచనలు సాగించాడని, ఆయనను పెక్కుమంది అనుసరించారని అన్నారు.

కల్లూరు చంద్రమౌళిగారు ఇటీవలనే ఒంగోలులో ప్రారంభోత్సవం జరిపిన మునిసిపల్ పార్కు.

భూమిశిస్తు సర్ ఛార్జి వర్తించే మొత్తం 100 రూ.లకు హెచ్చింపు

తదనుగుణంగా బిల్లును సవరించాలని అసెంబ్లీ కాంగ్రెస్‌పార్టీ నిర్ణయం

మద్రాసు, నవం 4: చక్రవర్తి రాజగోపాలాచారిగారి అధ్యక్షతన నిన్న సాయింత్రం రాజాజీహాలులో జరిగిన శాసనసభల కాంగ్రెసు పక్షంవారు భూమిశిస్తు సర్చార్జిబిధించే కనీసప్రమాణం రూ 50 నుంచి రూ 100 వరకు పెంచాలని తీర్మానించారు. ఈ పరికారం సెలెక్టుకమిటీనుంచి వచ్చిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టేటప్పుడు ప్రభుత్వంవారు సవరణ తెస్తారని తెలుస్తోంది. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు నీలం సంజీవరెడ్డి, తి. ప్ర. కాం. అధ్యక్షులు డా॥ పి. సుబ్బరాయన్‌గారలు హాజరయ్యారు. ఈ సర్చార్జిబిల్లు మొత్తందాదాపు కోటి రూ॥లు రాగలదని అంచనా లేస్తున్నారు.

చెన్నరాష్ట్రంలో రైత్వారీ భూమి పట్టాలు ఎన్ని ఉన్నవో, దానివల్ల ఆదాయం ఎంత వస్తోందో, వివరాలన్నీ ఈక్రింది తెలిపిన అంకెలవల్లపాఠకులకు తెలియగలదు.

1360 ఫసలీ. 1950-51 రైత్వారీ భూమిశిస్తు నివేదికలోని హంశాలు

	శిస్తు రు 50-100	శిస్తు రు 100-250	శిస్తు రు 250-500	శిస్తు రు 500-1000	శిస్తు వెయ్యి, అపైన
పట్టాలు					
వ్య	79,987	31,776	7,445	2,486	788
స	50,585	15,542	2,696	826	170
	1,30,572	47,318	10,141	3,312	958
వున్నవన్ను					
వ్య	47,76,793	41,62,573	22,00,485	15,29,611	13,32,781
స	25,80,189	17,26,233	7,20,356	5,71,809	2,80,089
	రు. 73,56,982	రు 58,88,806	రు 29,21,141	రు 20,41,420	16,62,870

మొత్తం అన్నిరకాల రైత్వారీ పట్టాలు సంఖ్య: 72,08,893; రు. 50 శిస్తుపైన చెల్లించే పట్టాలు సంఖ్య: 1,91,299; మొత్తం వసూలౌతున్న పన్ను రూ 6,02,00,458; ప్రస్తుతం రూ 50 ల శిస్తుపైన వసూలౌతున్న మొత్తం రూ 2,00,71,219.

రూ 100 పైన శిస్తులనుంచి దాదాపు రూ 1,27,14,237 లక్షల రూ॥ల వసూలౌతూ ంది। సర్చార్జివల్ల దాదాపు 64 లక్షలదాకా వస్తుంది. మొత్తం దాదాపు 191 లక్షలు రాగలదు. ఇదిగాక రైత్వారీగా మారిన జమీందారీ ప్రాంతాలనుంచి ఇందులో 1/3 రాగలదనీ అప్రకారం కోటివరకు ఆదాయం రాగలదనీ అంచనా వేస్తున్నారు.

కాశ్మీర్ లో తీవ్ర భూకంపం

శ్రీనగర్, నవంబర్ 4: నేటిఉదయం కాశ్మీరు తీవ్ర భూకంపానికి గురిఅయింది. కంపనం దాదాపు అరనిమిషంసేపు ఉన్నది. ఇంతవరకూ ఆస్తినష్టం, ప్రాణనష్టం కలిగినట్లు వార్తలురాలేదు.

హైదరాబాదు మున్సిపల్ ఉద్యోగులకు ఇండ్లఅద్దె అలవెన్సు

హైదరాబాదు, నవంబర్ 3: హైదరాబాదు మునిసిపల్ ఉద్యోగులకు నెల 1-కి తలా 4 రూ. ల ఇండ్లఅద్దె అలవెన్సు ఇవ్వాలని హైదరాబాదు పౌరిశ్రామిక్ ట్రిబ్యునల్ వారు నేడు తీర్పుచెప్పారు.

ఈ ఇండ్లఅద్దె అలవెన్సువిషయమై మునిసిపాలటీకీ, దాని ఉద్యోగులకూ వివాదంరాగా, అతిగాయిదాను ఆశ్రయ పరిష్కారార్థమై ప్రభుత్వంవారు పారిశ్రామిక ట్రిబ్యూనలుకు పంపించారు వారి తీర్పుయిది.

కమ్యూనిస్టుల ఆయుధాల అప్పగింత

సికిందరాబాదు, నవంబరు 4: సంస్థాన శాసనసభలో పి. డి. యఫ్. సభ్యుడైన ఆగుట్ల లక్ష్మీనరసింహారెడ్డిగారు హైదరాబాదుజిల్లా రంగాపూరు గ్రామంలోని కమ్యూనిస్టుపార్టీ తిరుగుబాటు ఈనెల 1 వ తేదీనాడు 11 తుపాకులనూ, 60 కొండ్ల మందుగుండు సామగ్రినీ ఒకానొక అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంటుకు అప్పగించివట్లు కమ్యూనిస్టువర్గాల ద్వారా తెలియవచ్చింది.

కమ్యూనిస్టులవద్ద మిగిలిఉన్న అన్ని ఆయుధాలనూ (దాదాపు 150) వచ్చే వారం పదిహేను రోజుల్లోపలనే ఆయా ప్రాంతాల్లోని అధికారులకు అప్పగించి వేయడమవుతుందని కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధి ఒకరు యు. పి. ఐ. విలేఖరితో చెప్పారు.

దక్షిణాఫ్రికా జాతివిచక్షణ విధానం అత్యంత ప్రమాదభరితం

సమితి రాజకీయ సంఘాలలో శ్రీమతి విజయలక్ష్మిపండిట్ హెచ్చరిక

యునైటెడ్ నేషన్, నవంబరు 3: దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం జాతిభేద విధానాలనుగురించి సమితి రాజకీయసంఘంలో నేడు చర్చ ప్రారంభమైంది. తిరిగి నేడు దక్షిణ ఆఫ్రికాభారతీయులపట్ల ఈ ప్రభుత్వం వహిస్తున్న వైఖరినిగూర్చి ఇండియా చేసిన ఫిర్యాదు గూర్చి ఈ చర్చ జరుగుతుంది. ఈ చర్చ అయిన తరువాత దక్షిణఆఫ్రికాలో శ్వేతేతరజాతుల పట్ల అనుసరింపబడుతున్న జాతి భేద విధానాన్ని గూర్చి చర్చ జరుగుతుంది.

ఈ సమస్యను సమితి ముందువుంచడంలో నేమీ, దక్షిణఆఫ్రికాలో శ్వేత జాతులవారు అమలుజరుపుతున్న జాతి భేదవిధానాలను ప్రతిఘటించడంలో నేమి, దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం ఈ విధానాలకు స్వస్తిచెప్పేటట్లు చూడడానికి సమితి ఇందులో ప్రమేయం పెట్టుకోవాలని కోరడంలో నేమి ఆరబ్ ఏషియా రాజ్యాలన్నీ కలిసి కట్టుగా పనిచేస్తున్నాయి.

ఈ తీర్మానాన్నిగూర్చి చర్చ ప్రారంభంకాగానే డా॥ ఆ॥ ప్రభుత్వం ప్రతినిధి జాష్టే తమ వాదాన్ని విన్పించారు. ఆయన తర్వాత ఇండియా ప్రతినిధి శ్రీమతి విజయలక్ష్మి పండిట్, ఆతర్వాత పాకిస్తాన్ ప్రతినిధి ప్రొఫెసర్ బొఖారీ, ఆతర్వాత ఇరాక్ ప్రతినిధి డా॥ ఫాదిల్ జమాలి ప్రసంగించారు. అనంతరం చర్చ రేపటికి వాయిదాపడింది.

తీర్మానంలో ముఖ్యాంశాలు

ఈ తీర్మానాన్ని 14 ఆసియా అరబ్బీ రాజ్యాలు కలిసి ప్రతిపాదించాయి. ఈ సమస్యను గూర్చి పూర్వం సమితి ఆమోదించిన తీర్మానాలను గూర్చి విషయం అంతా ఇందులో తిరిగి పేర్కొనబడింది. అవిపోగా ఈ తీర్మానంలో ప్రతిపాదితాలైన కొత్త అంశాలు యీ విధంగా వున్నాయి: "(1) సమితి ధర్మప్రణాళికకు, ఈ విశ్వమానవ ధర్మాలకు, హక్కులకు, అనుగుణంగా యీ సమస్యకు పరిష్కార మార్గాన్ని జెదికేందుకుగాను దక్షిణ ఆఫ్రికా, ఇండియా, పాకిస్తాన్ ప్రభుత్వాల మధ్య సమావేశం జరిగేటట్లు చూడటం నిమిత్తం, ఈ సమాలోచనలు సవ్యంగా కొనసాగేటట్లు సహాయం చేసే నిమిత్తం సమితి ఒక సౌహార్ద సంఘాన్ని నియమిస్తున్నది. (2) ఇక ఈ జరిగిన సమాలోచనల వైనాన్ని సమితి అష్టమవార్షిక సమావేశానికి ఒక నివేదిక రూపంలో ప్రసాదించాలని ఈ సౌహార్ద సంఘంవారిని సమితి అర్థిస్తున్నది. (3) ఈ సంఘంలో పనిచేసే సభ్యులను, ఆ సభ్యులకు ఉద్యోగిబృందం అడిగాగల సౌకర్యాలను ఏర్పాటు చేయవలసిందిగా సమితి కార్యదర్శిని అర్థిస్తున్నది. (4) గ్రూపు ప్రాంతాల బిల్లును దక్షిణ ఆఫ్రికా ప్రభుత్వం అమలుజరపరాదని సమితి ఆ ప్రభుత్వాన్ని ఆదేశిస్తున్నది. ఈ తీర్మానంలో ఒకటో పేరాలో పేర్కొన్నవిధంగా సమాలోచనలు జరిగి అయ్యేదాకా ద. ఆ. ప్రభుత్వం ఆ గ్రూపు ప్రాంతాల చట్టాన్ని పన్పేందు చెయ్యాలని కోరుతున్నది. (5) ఈ సమస్యను సర్వసభ్యసమావేశం ఎజెండాలో చేర్చడానికి ఈ సంఘం నిశ్చయిస్తుంది.

ఈ తీర్మానాన్ని ప్రతిపాదించడంలో ఇండియాతో చేతులుకలిపిన దేశాలు ఇవి: (1) పాకిస్తాన్, (2) ఆఫ్ఘనిస్తాన్, (3) బర్మా, (4) ఈజిప్టు (5) ఇండొనీషియా, (6) ఇరాక్, (7) లెబనాన్, (8) లైబీరియా, (9) ఇరాన్, (10) ఫిలిప్పైనులు, (11) సౌదీ అరేబియా, (12) సిరియా, (13) యేమన్. ఇండియాతోగూడా పన్నాలుగు.

సమితి మాజీ అధ్యక్షులకు సౌహార్దసంఘంలో సభ్యత్వం

పోతే ఈ తీర్మానంలో సూచితమైన సౌహార్దసంఘంలో ఎవరు సభ్యులగావుంటే బాగుంటుందన్న ఆలోచనలనుగూడా ఆరబ్-ఏషియా రాజ్యాలవారు చేస్తున్నారు. సమితికిపూర్వం అధ్యక్షతవహించినవారిని నియమిస్తే బాగుంటుందని వీరు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ వేయడంలోగూడా ఈ క్రిందివారిని ఈ సంఘం సభ్యులుగా నియమించాలని ఈ వర్గంవారు కోరగలరని తెలుస్తున్నది. (1) హెర్బర్ట్ ఇవాట్ (ఆస్ట్రేలియా మాజీ విదేశాంగ మంత్రి), (2) డా॥ లూయీపాడిల్లా నెర్వో (అమెరికాలో మెక్సికోరాయబారి), (3) వసుల్లా ఎంతిజాం (అమెరికాలో పర్షియా రాయబారి) వీరిని ఆ సౌహార్ద సంఘం సభ్యులుగా నియమించాలని ఈ సమితికి సూచించవచ్చు. అయితే ఇంకా ఈ విషయమై ఎట్టి నిర్ణయము జరగలేదు.

ద॥ ఆ॥ ప్రతినిధి జాష్టే వాదం

ఇక ఈ సమస్యను గూర్చి సమితి రాజకీయసంఘంలో జరిగిన చర్చలో ద॥ ఆ॥ ప్రభుత్వం ప్రతినిధి జాష్టే, ఇండియా స్వార్థలభాన్ని ఆశించి, తమదేశంపట్ల విరోధం వహించి, కత్తి కట్టి, తాము అనుసరిస్తున్న జాతిభేద శాసనాలను, సమస్యను అంగుళం అనుకూలంగా ఉపయోగించుకుంటున్నదని ఒక ఆరోపణచేసారు. ఇండియాకుగాని, ఈ సమస్యను పరిష్కరించుకోవాలన్న ఆలోచన లేదు. ఈ సమస్యను ఏయేటికాయేడు సమితి ముందుకు తెచ్చి, తన ఆ రాజకీయ ఆశయాలను సాధించుకుందామని చూస్తున్నది 1946 నుంచి ఈ సమస్యను హాయిగా పరిష్కరించుకునే సావకాశం వుంది. ద॥ఆ॥ లో వున్న భారతీయులకు ఇండియాకు వాయేందుకు ఫ్రీ ప్యాసులు, పైగా కొంత బోనస్సు గూడా ఇస్తామంటున్నాం. ఇవి ఏమీ అక్కరలేదనడంలో అర్థం ఏమిటి? ఇండియాకు నిజంగా ఈ సమస్యను పరిష్కరించుకోవాలన్న భావం వుందా అని ప్రశ్నిస్తున్నాను. అంటూ ఈయన తన ఆరోపణలను కొనసాగించారు.

జాష్టేవాదులో రెండో అంశం ఈ సమస్యను చర్చించే అధికారం సమితికి లేదన్నది. దీన్ని స్థాపించడం కోసం ఆయన సమితి ప్రణాళికలోని 7 పేరా 2 అంశాన్ని ఉటంకించారు. ఈ అంశం పట్టి వ్యాఖ్యానమాత్రం చేత మార్చడానికి వీలులేనిది. దాన్ని మార్చాలంటే సమితి ప్రణాళికను సవరించవలసి వుంటుంది. ఇప్పుడు ఆ అంశం ప్రకారం తనకు వున్న హక్కును ద॥ఆ॥ప్రభుత్వం వదులుకోదలచలేదు. అని ఆయన వాదించారు.

ఈ సమస్య దక్షిణాఫ్రికా అంతరంగిక వ్యవహారం. ఇందులో ఒకట్లు ప్రవేశం పెట్టుకోవడం తగదు. ఇండియా, పాకిస్తాన్, ద॥ ఆఫ్రికా ప్రభుత్వాలు మార్చుని దీన్ని పరిష్కరించుకోవలసిందే. అందుకు మేము కేప్ పథకాన్ని ఒకదాన్ని సూచించాం. దానికి ఇండియా ఆమోదించింది. ఇప్పుడు దాన్నే కోరుతున్నది. ఏమైనా ఇది అంతరంగిక సమస్య. సమితి ప్రమేయాన్ని మేము సహించం.

ఏవం విధమైన తనవాదాన్ని బలపరచుకోవడం కోసం జాస్టీస్ హైదరాబాదుసమస్య సమితిలో చర్చకు వచ్చినప్పుడు ఇండియా వైఖరిని ఉదాహరణగా చూపారు. అప్పుడు సర్దార్ వల్లభాయిపటేల్ బొంబాయిలో (1948 లో) ఇచ్చిన ఉపన్యాసం లోంచి కొన్ని వాక్యాలను గూడా ఈయన ఉటంకించారు. తన వ్యవహారాలలో ఇతరుల జోక్యం పెట్టుకోవడం అంతగిట్టని ఇండియాకు, ఇప్పుడే పట్టుదల ఏమిటని ఆయన ప్రశ్నించారు.

ద॥ ఆఫ్రికాపట్ల ఇట్టివైఖరి ఎందుకు ఇండియా వహిస్తున్నదో మాత్రం తాను చెప్పలేనని, అయితే ఇందులో ఏదో మోసం వున్నదనిమాత్రం తనకు అనిపిస్తున్నదని గూడా మరో రకమైన వాదాన్ని ఈ సంఘానికి వినిపించారు. అట్టి కుహనా వైఖరి లేకపోతే ఇండియా కేప్‌టౌను పథకాన్ని అనుసరించి రాయబారాలకు దిగేదనని ఆయన చెప్పారు.

సమితి పరువు ప్రతిష్ఠలు ఈ సమస్యమీద ఆధారపడివున్నాయి

దక్షిణాఫ్రికా జాతిభేద సమస్యలు ప్రపంచ సమస్యలు. ఈ సమస్యమీద సమితి పరువు ప్రతిష్ఠలు ఆధారపడివున్నాయి. అందువల్లనే ఈ సమస్య ఇన్నివార్లు మేము సమితిముందువుంచుతున్నాం అని శ్రీమతి విజయలక్ష్మి పండిట్ ఈ చర్చలో వివరించారు. ద॥ ఆ॥ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు సమితి ప్రణాళికకు పూర్తిగా విరుద్ధంగావున్నాయి. ఇప్పుడు అచ్చట జాతిభేదం తీవ్రరూపాన్ని దాల్చడమే కాకుండా, ద॥ ఆ॥ భారతీయులను, భారతదేశాన్ని గూడా మించిపోయినాయి. యిప్పుడు ద॥ ఆఫ్రికాలో శ్వేతేతర జాతులవారంతా ఈ పోరాటంలో పాల్గొంటున్నారు. అందుకు భారతీయుల పోరాటం ఒకచిహ్నంగా మాత్రమేవుంది. మనుష్యవ్యక్తికి వుండవలసిన గౌరవాన్ని, విలువను, నిలుపుకోడానికే యిది జరుగుతున్నది అని ఆమె స్పష్టంచేశారు.

ఈ సమస్యను సమితిధర్మాలను అనుసరించే పరిష్కరించుకోవాలన్న ఇండియా వాంఛతాన్ని ఆమె ఈ సందర్భంలో పునరుద్ఘాటించారు. 1946 నుంచి ఇందుకు మేము ప్రయత్నం చేశాం. ద॥ ఆ॥ ప్రభుత్వం మాత్రం గ్రూపుప్రాంతాల చట్టాన్ని పన్పేందు చేయలేదు. పైగా ఇంకో చట్టాన్ని గూడా తెచ్చింది. రౌండ్ టేబుల్ సమావేశాలు పూర్తి అయ్యేదాకా అన్నా ఈ పని చేయవద్దని ఇండియా, పాకిస్తాన్ ప్రార్థనను ద॥ ఆ॥ ప్రభుత్వం తిరస్కరించింది. అటువంటి పరిస్థితులలో రౌండ్ టేబుల్ సమావేశంజరిగితే మాత్రం లాభంఏమిటి? అయినా ఇండియా పాకిస్తాన్‌లు అందుకు గూడా సహించి సమాలోచనలకోసం ప్రయత్నంచేశాయి. లాభం లేకపోయింది. సమితి కార్యదర్శి ప్రయత్నంచేశారు. అది విఫలం అయింది. ఈ విధంగా దక్షిణఆఫ్రికా సమితిని, ప్రపంచ రాజ్యాల అభిప్రాయాన్నిగూడా తిరస్కరించింది. శ్వేతేతరజాతి ప్రజలకు సామాన్యమైన హక్కులుకలకుండాగూడా ఈ ప్రభుత్వం చేస్తున్నది. జాతి భేదాలవల్ల ఎర్పడే కావేషాలు పెరిగిపోతున్నవి. పరిస్థితి ఈ విధంగా తీవ్ర పరిణామాలకు దారితీస్తున్నది. సమితి ఇప్పుడు ఈ సమస్యనుగురించి దీక్షవహించి, ద॥ ఆ॥ లోని శ్వేతేతరులకు అందరితో సమానమైన హక్కులకు గ్యారంటీలుచూడకపోతే సమితి ప్రతిష్ఠ, సమితి పరువు మట్టిపాలైపోతాయి. ప్రపంచ శాంతిభగ్నం అయిపోతుంది. అందువల్లనే ఇండియా యేమి, ఇతరఆసియా అరబ్బీ రాజ్యాలేమి, ఈ విషయమై సమితి పూనుకోవాలని కోరుతున్నాయి. ఒక సౌహార్ద సంఘాన్ని నియమించి, ఈ సమస్యను ఇండియా, పాకిస్తాన్, దక్షిణఆఫ్రికా ప్రభుత్వాలు శాంతియుతమైన మార్గాలద్వారా పరిష్కరించుకునే టట్లు చూడాలని సమితిని కోరుతున్నాయి. అని ఆమె ఉపన్యసించారు.

జాష్టేవాదం చచ్చినగుఱ్ఱాన్ని కొట్టడంగా వుంది

ద॥ ఆ॥ భారతీయులసమస్య ద॥ ఆ॥ అంతరంగిక సమస్యఅని జాష్టే చేసినవాదాన్ని పాకిస్తాన్ ప్రతినిధి ప్రొఫెసర్ బొఖారీ ఖండించారు. ఆ వాదాలన్ని సమితిరెప్పుడో పూర్వపక్షం చేసింది. ఇంకా దాన్నిపట్టుకొని ఈయన వేళ్ళాడటం చూస్తే గుఱ్ఱంచచ్చినా దాన్ని కొట్టడంలాగా కనిపిస్తున్నది అని ఆయన అన్నారు.

అసలు యీ సమస్యవిషయమై ద॥ ఆ॥కు ఇంకా జ్ఞానోదయం కావలసి వున్నదని గూడా ప్రొఫెసర్ బొఖారీ అన్నారు. ఈ సమస్యను ఇన్ని ఆసియా రాజ్యాలు, ఇన్ని అరబ్బీరాజ్యాలు బలపరుస్తున్నాయంటే, కొలంబో విధంగా వదుస్తుందో ద॥ ఆ॥ ప్రభుత్వం తెలుసుకోవలసి వుంది. సంవత్సరం గడిచి, సంవత్సరం పైనపడున్న కొద్దీ ఇన్ని ఇన్ని రాజ్యాలు ఇండియా తెచ్చిన యీ తీర్మానాలను ఎందుకు బలపరుస్తున్నాయి? అన్న ప్రశ్నను ద॥ ఆఫ్రికాప్రభుత్వం తనకుతాను వేసుకోవాలి. అప్పుడు తమతప్పు ఏమిటో తెలిసివస్తుంది.

దక్షిణ ఆఫ్రికాలో శ్వేతేతరజాతుల ఘెట్టోలను సృష్టించాలన్నదే ఆ దేశం ప్రభుత్వం భావం అని నిరూపించడానికి ప్రొఫెసర్ బొఖారీ గ్రూపుప్రాంతాల బిల్లులోని అంశాలను సభవారికి చదివి విన్పించారు. ఈ చట్టాలకు, సమితి తీర్మానాలకు ద॥ ఆ॥ ప్రభుత్వం ఎట్లా పొంతన కుదురుస్తుంది అని ఆయన ప్రశ్నించారు. జాతి భేద తత్వాన్ని వదులు కుంటేనేగాని అది సాధ్యంకాదు. ద॥ ఆ॥ ప్రభుత్వం వదులు కుంటుందా? ప్రపంచం అంతటి అభిప్రాయాన్ని ఇవ్వాళ్ల కాకపోతే రేపన్నా ఈ దేశం వినవలసి వుంటుంది. ప్రభుత్వాలు వున్నాయే, అవిక్షణికాలు. వాటి మనస్సులు గూడా మారతాయి. ప్రపంచ జనాభిప్రాయం తాకిడికి పిట్టి హృదయం మెత్తన బడక తప్పదనే భావం నాకు వుంది అని ఆయన అన్నారు.

కొత్తశకం ఉదయిస్తున్నది: ద॥ ఆ॥ ప్రభుత్వం దాన్ని పరికించాలి

ఇరాక్ ప్రతినిధి డా॥ ఫాదిల్ జమాలి జాతి మతివర్గ వివక్షతులలో నిమిత్తం కొత్తశకం ఉదయిస్తున్నదని, దాన్ని ద॥ ఆఫ్రికాప్రభుత్వం గమనించాలని కోరారు. మానవుల హక్కులను గూర్చిన సమస్య ఉదయించినప్పుడు దాన్ని అంతరంగిక సమస్య క్రిందకొట్టి పారవేసే వీలులేదని, సమితి ఆ సమస్యను చర్చించే అధికారం వున్నదని గూడా ఆయన స్పష్టం చేసారు. మేము అనుసరిస్తున్న ఈ వైఖరి స్నేహపూర్వకమైంది. ఇందులో ద॥ ఆ॥ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టాలన్న ఉద్దేశం ఎంతమాత్రం లేదు అని ఆయన చెప్పారు.

తెలుపురంగుజాతి కలహాలు

నివారణకు దక్షిణాఫ్రికా సన్నాహాలు

ప్రిటోరియా, నవంబరు 1: యూరపియన్లకూ, ఇతరులకూ కలహాలు రాగలవన్న సూచన కనుపించినట్లు తీవ్ర చర్యలు తీసుకోవలసిందిగా ఉద్తరువు లివ్వబడినవని న్యాయశాఖా మంత్రి స్వార్ట్ నేడు వెల్లడించారు.

"అవసరమైన చోటల్లా వారు దెబ్బ తీస్తారు. అవసరమైనప్పుడల్లా కాల్చి వేస్తారు."

నిరపరాధులకు ముందు హెచ్చరిక చేయాలన్న సూచనమీద వ్యాఖ్యానిస్తూ వాళ్లు నిరపరాధులయితే కల్లోల ప్రాంతాల్లో ఎందుకు జేరుతారు అని ఆయన ప్రశ్నించారు. యూరపియన్లు నెమ్మదిగా వుండాలని ఆయన అన్నారు.

"మామా వుద్యమంమీద కెన్యాలో బ్రిటిష్ అధికారులు తీసుకున్నంత తీవ్ర చర్యలను యింక దక్షిణాఫ్రికా శాసనోల్లంఘన వాదులమీద తీసుకోనటం జరుగుతుంది. ఎన్నికలు కొనాసాగేతగిన శాసనాలు చేయబడతవి" అని దక్షిణాఫ్రికా భూమిమంత్రి స్ట్రీజెం నేడు ప్రకటించారు.

సమితి ద. ఆఫ్రికా సమస్యను పరిష్కరించలేదని త్రివేదీ

కొలంబో, నవంబరు 2: సమితి ప్రపంచ సమస్యలను పరిష్కరించలేదనీ, ద. ఆఫ్రికా జాతిపరిష్కరణ సమస్యను సమితి పరిష్కరించనందు అసమానాన్నాదమని జాతీయ పార్టీకు యూనియన్ నాయకుడు శ్రీ జి. ఎస్. త్రివేదీగారు కైతిక పునర్జీవన సంస్థ ఆసియా ప్రాంతి సభలో ఉపన్యసిస్తూ అన్నారు.

మద్రాసు వార్తలు

రెండు నెలల కిందట పెట్రోలు కూపన్లను ఫోర్జరీచేసి దగాచేసిన నేరానికి అరెస్టయి, జామీను మీద విడిచిపెట్టినప్పుడు పారిపోయిన ఆర్వరెజ్ అనేవ్యక్తి నవంబర్ 3 వ తేదీన తిరిగి అరెస్టు చేయబడ్డాడు. 5 వ తేదీన హైకోర్టు సెషన్సు ఇతనిని విచారిస్తుంది.

నారాయణస్వామి అయ్యర్ అనే 40 ఏళ్ల మలబార్ ప్రాంతీయుడు 3 వ తేదీ ఉదయమే సెంట్రల్ స్టేషన్‌లో రైలుదిగి, ఊళ్లోకి వస్తూ, నడుస్తున్న ట్రాంబండిని ఎక్కబోయి దానికింద పడిపోయినాడు. తీవ్రమయిన గాయాలతో ఆస్పత్రిలో జేర్చబడి ఆరోజు సాయంత్రమే మరణించాడు.

కొత్వాల్ బజారుకి సమీపంలో చిన్నతంబి మొదలివీధిలో, 3 వ తేదీ రాత్రి ఒకటాక్సీ రాజమ్మాల్ అనే వీధిస్త్రీ మీదుగా వెళ్లింది. ఆస్పత్రికి తీసుకొని వెడుతుండగానే ఆమె మరణించిపోయింది.

రైళ్లరాకపోకలు

సెంట్రల్	బయల్దేరే వేళ	వచ్చే వేళ
కలకత్తా మెయిలు	రా. 8-10	ఉ. 6-50
గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్	ఉ. 8-5	రా. 7-0
మదరాసు విజయవాడ ప్యాసింజరు	ఉ. 6-55	రా. 8-50
పూరీ ప్యాసింజరు	రా. 7-20	ఉ. 9-10
విశాఖ పాస్సెంజరు (3 వ తరగతి)	రా. 10-45	ఉ. 6-0
బొంబాయిమెయిలు	రా. 9-5	ఉ. 5-50
బొంబాయి ఎక్స్‌ప్రెస్	ఉ. 7-35	రా. 7-15
రాయచూరు ప్యాసింజరు	ఉ. 8-45	సా. 4-15
కేణిగుంట ప్యాసింజరు	సా. 5-20	ఉ. 9-32
డిటో	రా. 9-30	
అర్కోణం ప్యాసింజరు	సా. 6-47	
బెంగుళూరు మెయిలు	రా. 8-45	ఉ. 6-25
బెంగుళూరుఎక్స్‌ప్రెస్	మ. 12.30	మ. 2.15
బెంగుళూరుప్యాసింజరు	ఉ. 6 10	రా. 8-0
బెంగుళూరుప్యాసింజరు	రా. 8-55	ఉ 5-30
జోలార్పేటప్యాసింజరు	ఉ 11.40	మ 2.25
కొచ్చిన్ఎక్స్‌ప్రెస్	సా. 6-0	ఉ. 7-55
మెంగ్లూరుఎక్స్‌ప్రెస్	రా. 7-30	ఉ 7-30
నీలగిరిఎక్స్‌ప్రెస్	రా. 8-5	ఉ. 7-15
జనతాఎక్స్‌ప్రెస్ (3వతరగతిమాత్రం)	మదరాసు బొంబాయిమధ్య సెంట్రల్ నుండి గురువారం మధ్యాహ్నం 2-20 బయల్దేరుతుంది, సోమవారం 3-25 రాక	
ఢిల్లీ మదరాసు జనతా ఎక్స్‌ప్రెస్- (3 వ తరగతి మాత్రం)	గురువారంలో మాత్రం మధ్యాహ్నం 11-30 గం॥లకు సెంట్రల్ వదులుతుంది. మంగళవారం సా. 5-40 గం. రాక.	

(ఎగ్మూరు మెయిన్ లైను)

షెంకోటప్యాసింజరు	ఉ. 7-55	రా. 8-40
ఇండోసిలోన్ ఎక్స్‌ప్రెస్	రా. 8-10	ఉ. 7-25
తిరువేంద్రం ప్యాసింజరు	రా. 9-50	ఉ. 6-0
మధుర ప్యాసింజరు	రా. 10-20	ఉ. 5-30

ఎగ్మూరు (కార్డులైను)

ధనుష్కోటి ప్యాసింజరు	ఉ. 11-10	సా. 3-15
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్	రా. 7-30	ఉ. 7-0
మధుర జనతా ఎక్స్‌ప్రెస్	రా. 6-55	ఉ. 6-40
తూత్తుకుడి ఎక్స్‌ప్రెస్	రా. 9-30	ఉ. 6-20
విళుపురం ప్యాసింజరు	మ. 3-50	ఉ. 11-40

బీచి

కంజీవరంప్యాసింజరు	సా 5-34	ఉ. 9-28
డిటో	రా. 6-1	ఉ. సా 9-58

తాడేపల్లిగూడెం ధాన్యం, అపరాల మార్కెట్ ధరలు

తాడేపల్లిగూడెం, నవంబరు 2: ఈ వేళ యిక్కడ మార్కెట్టుధరలు యీ విధంగా యున్నవి.

ధాన్యం: (రెండు ఇంపీరియల్ మణుగుల బస్తా.) కృష్ణ కౌటుకులు (పాతవి) రూ. 34 అక్కుళ్లు 32 కొత

ప్రాచ్యభాషలబోధన సంస్కరణ స్కీము

తిరుపతి ప్రాచ్యభాషాకళాశాల ప్రిన్సిపాల్ విమర్శ

తిరుపతి, అక్టోబరు 31 శ్రీ వేంకటేశ్వర ప్రాచ్యభాషా కళాశాల విద్యాభివర్ధనీ సభ ఆధ్వర్యాన, ప్రిన్సిపాల్ పి వి రంగస్వామిగారి అధ్యక్షతన క్రితం మంగళవారంనాడు సభ జరిగింది ఓరియంటల్ స్కూలు ఇన్‌స్పెక్టరు టి ఎస్ బాలసుబ్రమణ్యంగారు "సంస్కృతము, ప్రాంతీయ భాషల అభివృద్ధి" విషయమై ఉపన్యసిస్తూ ప్రాచ్యభాషల పాఠశాలలో, పాఠ్య విషయాలను సంస్కరించుటకు తలపెట్టబడినస్కీము, విద్యార్థులకు ఇతోధిక అవకాశం కల్పించుటకేనని, ఓరియంటల్ స్కూలు పీలింగ్ సర్టిఫికెట్ పరీక్షయందు ఉత్తీర్ణులైన విద్యార్థులు, ప్రభుత్వ ఉద్యోగాలకుగాని, ఉన్నత విద్యాభ్యాసమునకు కళాశాలలకుగాని వెళ్లే వీలుంటుందని చెప్పారు

ప్రిన్సిపాల్ రంగస్వామిగారు మాట్లాడుతూ, ప్రాచ్యభాషా పాఠశాలలో చదివిన విద్యార్థులు, ఆర్ట్సు కళాశాలలో చేరుటకు అవకాశం ఎందుకు కల్పించబడిందో అర్థంగావడం లేదన్నారు ఇందువల్ల, ప్రాచ్యభాషా కళాశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గిపోగలదని అన్నారు సంస్కరింపబడు స్కీములో శాస్త్రాల అధ్యయనానికి అవకాశం లేనందుకు విమర్శిస్తూ, సెకండరీ స్కూళ్ళలోనే ఇంగ్లీషు భాష ఉనికి సంతోషాస్పదంగా ఉండెనా, ప్రాచ్యభాషా పాఠశాలలో ఇంగ్లీషును నిర్బంధ పాఠ్య విషయంగా చేయరా మెందుకో తెలియదన్నారు

అపోనియేషన్ కార్యదర్శి అప్పలాచారి నివేదిక చదివారు టి డి వీర రాఘవ శర్మగారి అభివందనాలతో కార్యక్రమం ముగిసింది

బళ్లారిలో సారస్వతోత్సవం

బళ్లారి, అక్టో 31 వీరశైవ కళాశాల ఆవరణలో జరుగుతున్న సారస్వతోత్సవవారం గురువారంనాడుముగిసినది ఆఖరు సమావేశానికి ప్రిన్సిపాల్ పి రమానందరావుగారు అధ్యక్షత వహించారు ఎ యస్ కృష్ణారావుగారు ఓమర్ ఖియ్యాం పారసీక పద్యరచనను గురించి ప్రసంగించారు

అంతకుముందు, భాస్కరాచార్య రామచంద్రశాస్త్రిగారు ఆంధ్రకవితా పితామహ అల్లసాని పెద్దన్న చిత్రపటమును కళాశాలలో ఆవిష్కరించారు పుట్టపర్తి నారాయణాచారి గారు, పెద్దన్న కవిత్వములోని 'అతులిత మాధురిమహిమను శ్లాఘించుచు, విజయనగర సామ్రాజ్య కాలములో ఆంధ్ర భాష కబ్బిన స్వర్ణయుగం, మరల, ప్రభుత్వపోషణ ఫలితంగా, త్వరలో సంప్రాప్తించునని ఆశించారు

ముందటిరోజు సంజీవరావుగారిఅధ్యక్షతన జరిగిన సమావేశంలో కన్నడంలో లక్ష్మీశ"ని గురించి ధార్వారు కర్నాటక విశ్వవిద్యాలయపు ప్రొ॥ టి. యస్. శికరంయ్యగారు ప్రస్తావించారు ఆంగ్లేయ భాషలోని రెండవ లోజు కార్యక్రమమునకు, యస్ యస్ పటరాజుగారు అధ్యక్షత వహించారు ఉర్దూకవులను గురించి బాసీత్ గారు మహాకవి వారి వారిని గురించి, కృష్ణారావుగారు మాటలాడారు.

మార్టేరు వ్యవసాయ పరిశోధన సంస్థ

వ్యవసాయమంత్రి గౌడ్ పరిశీలన

మార్టేరు, అక్టోబరు 31 మద్రాసు రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి వాగ్ పకాడుగారు, యీ 28 వ తేదీ ఉదయం వ్యవసాయశాఖా డైరెక్టరు యం ఎస్ శివరామన్ పరివిత్తవాల ప్రవీణుడు యన్ బి నరసింగరావు (కోయంబత్తూరు) చింతలపాటి వరప్రసాదమూర్తి రాజగారల తోడ కలసి యిక్కడికి వచ్చి వ్యవసాయ పరిశోధన సంస్థను తనిఖీ చేశారు

పరిశోధనసంస్థ సూపరింటెండెంటు ఎన్ వి రావు కృషిమూర్తిగారు స్వాగతమిచ్చారు జిల్లా వ్యవసాయ సంఘం ఉపాధ్యక్షులు జవ్వాది లక్ష్మయ్య నాయుడు గారు మంత్రిగారికి పూలమాల వేసి, తమ సంఘం తరపున స్వాగతపత్రం సమర్పించారు గ్రామ కాంగ్రెసు తరపున కర్రి వెంకటరెడ్డి గారు స్వాగతపత్రం సమర్పించారు

బహిరంగ సభలో మంత్రిగారు స్వాగత పత్రములకు సమాధానం చెబుతూ, భూమి శిస్తుపై సర్చార్జీ ఓట్లు, శాసనసభలో సమగ్రంగా చర్చించబడలేదని, కొన్ని మార్పులు గూడా జరుగవచ్చునని, అప్పుడే రైతులు దీనిని గురించి ఆందోళన చెందనవసరం లేదని హామీ యిచ్చారు

వెరకు ధరల విషయం ప్రస్తావిస్తూ, వెరంకు కనిగ ధరను, యూనిఫార్మ్ ధరతియును దృష్టిలో పెట్టుకొని, ప్రభుత్వం నిర్ణయించినదని అన్నారు ఈ ధర కనిష్టగా రైతులు అట్లు యజమానులకు, కర్రైతే కాన్సుమర్లకు అన్యాయము నని అన్నారు

వ్యవసాయ పరిశోధన పథకాలు మంత్రి గారు తెలియచేసి అనకాపల్లి వెళ్లారు. (స్వ. వి.)

"చేనేతబట్టలవాడకాన్ని ప్రోత్సహించండి"

ప్రభుత్వానికి కడపజిల్లా చేనేత కాంగ్రెసు అభ్యర్థన

ప్రొద్దుటూరు, అక్టోబరు 30 మొన్న సాయంకాలం కడపజిల్లా చేనేత పారిశ్రామిక కాంగ్రెసు కార్యనిర్వాహక సర్వసాధారణ సమావేశం గనేతకాంగ్రెసు అధ్యక్షులు శ్రీ డి కె వర్మగారి అధ్యక్షతన జరిగింది సమావేశంలో యీ క్రింది తీర్మానాలు తీర్మానింపబడింది

చేనేత పరిశ్రమకు వీరలు, నోవతులు కొరుయించి, మిల్లులలో వీటి ఉత్పత్తిని చేయకుండా నిలుపుదల చేయమని కేంద్రప్రభుత్వముకోరారు చేనేత పరిశ్రమను రక్షించడానికి చేసిన కృషికి మద్రాసు ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారిని అభినందించారు

చేనేత పరిశ్రమకు 1,25,000 బేళ్ళ నూలును ప్రతి నెలా మగ్గములకు యిచ్చే నిమిత్తం రిజర్వు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు దేశంలో ఉత్పత్తి అయ్యే నూలు అంతట నుంచి ముందుగా యీ రిజర్వేషను జరగాలని చేనేత వల్ల తయారైన గుడ్డపైనమ్మకం పన్నుగాని, మరి యే యితర పన్నుగాని విధించ కూడదని, యిది గృహ పరిశ్రమకు చెందిన దగుటవల్ల ప్రోత్సహించవలయునని అర్థించారు

త్వరలోనే జిల్లా చేనేత పరిశ్రమ బోర్డును స్థాపించ వలసినదని కడపజిల్లా కలెక్టరును కోరారు జిల్లాలో చేనేత పారిశ్రామికుల యిబ్బందులు, కడగండ్లు నివేదించుటకు శ్రీయుతులు డి కె వర్మ, వి రామమూర్తి, కె వెంకటసుబ్బయ్య, కుండా రామయ్య, ఎం ఎల్ ఎ, కడప వాస్తవ్యులు కె వెంకటప్పగార్లను ఒక సబ్ కమిటీగా నియమించారు నవంబరు మొదటివారం చేనేత పారిశ్రామిక రక్షణ వారంగా పరిగణించుటకుకూడ తీర్మానించారు ప్రభుత్వాన్ని తక్షణం చేనేత పారిశ్రామిక రక్షణ ప్రణాళికను అమలు జరుపమని, చేనేత పారిశ్రామికులకు అప్పులు యిచ్చు నిమిత్తం బ్యాంకులకు ఆర్థికసహాయం చేయుటకు యింతవరకు జరిగిన జాప్యం యిక మీద లేకుండా చూడవలయు నని యు కోరారు

పురపాలక సంఘాల అధ్యక్ష ఎన్నికలు

వివిధ ప్రదేశాలలో తేదీల నిర్ణయం

మద్రాసు, నవంబరు 3 రాష్ట్రంలోని పురపాలక సంఘాల పరిపాలనా కాలం అక్టోబరు 31-తో పూర్తి అయింది కొత్త సంఘాలను సమావేశపరిచి, అధ్యక్ష ఎన్నికలు జరిపేందుకు అంతవరకూ వ్యవహారాలు చూస్తుండేందుకూ ఆయా ప్రదేశాల రివెన్యూ డివిజనల్ ఆఫీసర్లు చార్జీలు పుచ్చుకొన్నారు అధ్యక్షుల ఎన్నిక జరిగవలసిన తేదీలు కూడా నిర్ణయించారు వాటి వివరం బళ్లారి నవంబరు 10, ఆదోని నవంబరు 12, బందరు నవంబరు 12, చిత్తూరు నవంబరు 13 కాకినాడ నవంబరు 15

ప్రెంచి భూభాగాలను కలుపుకోడాని చర్య తీసుకోవాలి

భారత ప్రభుత్వానికి ప్రెంచి పౌరుని ఉద్బోధ

బిల్లిపురం, నవంబరు 2 ప్రెంచి పౌరుడు, ఇటీవలి వరకు భారత ప్రభుత్వాన్ని దుయ్యబట్టుతున్నందు కు ప్రసిద్ధి వహించిన పుదుచ్చేరీ పత్రిక 'రిపబ్లిక్ ఫ్రాంకైస్' సంపాదకుడు అయిన జీన్ ఎమాన్యువల్ సార్సీ తన అభిప్రాయాలను పూర్తిగా మార్చుకున్నారు భారత యూనియనులో ప్రచురించబడుతున్న ఒక పత్రికలో ప్రెంచి భూభాగాల్లో జరుగుతున్న దుండగాలను గూర్చి ఒక వ్యాసం వ్రాస్తూ ఈ విదేశ భూభాగాలను కలపుకోడానికి త్వరలో చర్యలు తీసుకోవాలని ఈయన భారత ప్రభుత్వంవారిని కోరుతున్నారు కొన్ని నెలల క్రింద ప్రెంచి పార్లమెంటుకు ప్రెంచి ఇండియానుంచి ఒక సభ్యుణ్ణి ఎన్నుకోవలసి వచ్చినప్పుడు ఈతరు ప్రభుత్వపక్ష అభ్యర్థి తోడ్పడ నిరాకరించగా అతనిపై పుండాలన ఉపిరొల్పారు పుదుచ్చేరీలో ఆతనిస్థితి గుర్బరపైంది పుదుచ్చేరీనుండి ఆతరు పారిపోయి వచ్చారు అప్పుగు అతనికి కనువిప్పు కలిగింది ఇప్పుడు భారత దేశంలో యీతరు వ్రాసిన కథనం ప్రచారంలో వున్నాడు ఇదివరకు ఆతరు వ్రాసినను, ప్రాన్సు ఖండాంతర విధానమును సమర్థిస్తూ వుండేవారు

ఖొట్మండూ - రావ్పాల్ మోటార్ రోడ్డు

కాలింపాంగ్, నవంబరు 2 భారత దేశ మైదానముల నుండి ఖాట్మండూ లోయకు త్వరలో మోటారులు నడిచే రోడ్డు పడుతుంది ఈ రోడ్డు నిర్మించడానికి 578 మంది ప్రజలు ఎలిటరీ ఇంజనీర్లు నెపాలు ప్రభుత్వం ఈ ఖాట్మండూ-రావ్పాల్ రోడ్డు నడిచే పల్లె లీలులేని నేపాలు ప్రాంతం గుండా వెళ్లుతుంది. దాదాపు రెండేండ్లలో ఈ రోడ్డు పూర్తి అవుతుంది

పురపాలకసంఘాల పనులకు అడుగడుగునా ప్రభుత్వ ఆటంకం

ప్రొద్దుటూరు పాతకౌన్సిలు తుది సమావేశంలో విమర్శలు

ప్రొద్దుటూరు, నవంబరు 1 ప్రస్తుత మునిసిపల్ కౌన్సిలు తుది సమావేశం మొన్న సాయంకాలం చైర్మెన్ పాణెం యర్రయ్య రెడ్డిగారి అధ్యక్షతన జరిగినది చైర్మనుగారు ఈ పదవీకాలములో పట్టణ పురోభివృద్ధికి చేసిన కృషిని ప్రశంసించుచూ, వారి కార్యదీక్షను కొనియాడుచు ఒక తీర్మానమును కొప్పరపు సుబ్బారావుగారు ప్రతిపాదించారు వల్లంకొండు అదినారాయణగారు బలపరచగా ఏకగ్రీవంగా ఆమోదించబడింది తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ సుబ్బారావుగారిల్లా అన్నారు అడుగడుగునా ప్రభుత్వం అడ్డంకులవల్ల ప్రతిపనీ ఆలస్యం అవుతుంది 5 సంవత్సరముల నిర్విరామ కృషి ఫలించుసమయమునకు ఈ కౌన్సిలు నిష్క్రమించడము మా దురదృష్టము రాబోవు కౌన్సిలు యీ ఫలితములు సక్రమంగా వినియోగించుకొని, అభివృద్ధి కార్యక్రమములను కొనసాగించగలదని ఆశించుచున్నాము ప్రస్తుతం ఉద్యోగములోయున్న మునిసిపల్ నూపర్వైజరుకు 500 రూపాయలకన్న ఎక్కువ ఎస్టిమేటు మంజూరుచేయుటకు అధికారం లేదు ఇందుమూలమున పనులు సకాలంలో జరుగక, స్తంభించిపోవడం పరిపాటి అయిపోయినది మునిసిపల్ ఇంజనీరు నియామకమునకు యింతకాలమునుంచి ప్రభుత్వాన్ని అర్థించగా యిప్పుడే మంజూరు చేయబడినది హైవేస్ డిపార్టుమెంటువారి యాజమాన్యమునయున్న రొడ్డును సిమెంటుతో నిర్మించమని 4 సంవత్సరములనుంచి కోరుచూ అందుకను ఖర్చులో ¼ భాగము మునిసిపాలిటి భరించుటకు సిద్ధముగా నున్నట్లు అంగీకరించినప్పటికి, యీ సంవత్సరమున కాసంత్సరమాయిందా వేయుచున్నారు ఈనాటికి హోమ్సు పేటలోను, మైనుబజారులోను తారురోడ్డు వేయుటకు ప్రభుత్వం అంగీకరించారు హైస్కూలు భవనంమీది మేడకట్టుటకు 2 హాల్లు సకాలంలో ఎస్టిమేట్లు తయారుకాకపోవడం మూలంగా ఆలస్యమైనది చైర్మనుగారు పట్టుదలతో యీ ఎస్టిమేటు తయారుచేయించి యీ మేడ కట్టుటకు గ్రాంటును మంజూరుచేయించినారు నీటి యంత్రములను విద్యుచ్ఛక్తితో నడుపుటకు 1½ సం॥ ముల తీర్మానించినప్పటికి, గానిటరిఇన్‌స్పెక్టరువారి ఆమోదంకొరకు వేచియుండవలసి వచ్చినది త్వరలో నే ఉత్తరువులు రాగలవని ఆశించుచున్నాము హెల్త్ ఫిసరు శంకరశాస్త్రిగారిల్లా అన్నారు చైర్మనుగారి, కౌన్సిలర్ల సహకార సహృద్భావమును మాకు ఎప్పుడూ లభిస్తూనే వున్నాయి లోటుపాట్లు పరిపాలనా సందర్భములో సహజమే మా శాఖ సిబ్బందిమాత్రం సర్వశక్తులా విధులు నెరవేర్చుటకు కృషి చేస్తున్నారు కవిసానరు సి వి శంకరరావుగారు చైర్మనుగారి గుణగణాలను ప్రశంసిస్తూ, నాటినవి త్తివము వృక్షమై ఫలించుటకు కొలవిలంబన అనివార్యమైనటు, మంచి బయటపడుటకు ఆలస్యము తప్పదన్నారు సలహా ఇచ్చే కౌన్సిలు, సలహాలను కొనసాగించుయంత్రాంగము తమకు రెండు నేత్రములవంటివనీ, సక్రమ కార్యనిర్వహణకు పరిద్దరిమధ్య పరస్పర సహృద్భావం, సహకారం అత్యావసరమనీ నొక్కవక్కాణించారు చైర్మనుగారును కౌన్సిలరులు తమతో సహకరించుచు, చేదోడు వాదోడుగా నుండుటమూలంగా కార్యకలాపములు నిర్విఘ్నంగా కొనసాగుచున్నవనీ, యికముందుకూడ పరస్పర మైత్రి తమకు లభింపగలదనే ఆశిస్తున్నామనీ అన్నారు

తిరుపతి యర్రయునిరెడ్డిగారు, కౌన్సిలరు సిబ్బంది తమయెడల చూపిన ఆదరాభిమానములను అభినందించారు యింతవరకునూ తమకు ఏకగ్రీవంగా కౌన్సిలు సహకరించడం మూలముగనే అభివృద్ధి కార్యక్రమములను నెరవేర్చగలిగినామనీ, కొద్దగనో, కొప్పగనో లోటుపాట్లున్నయెడల అవి కేవలం సిబ్బంది ఎక్కువగా లేకపోవుట, ఉన్నకొద్దిపాటి సిబ్బందితో పనులు సక్రమంగా నెరవేరకపోవడము, ప్రభుత్వపు మందకొడివలనే అన్నారు వర్షము వచ్చినచో రోడ్లన్నీ బురదయనీ, ఎండలో రోడ్లు దుమ్ముతో నిండియుండునని కమ్యూనిస్టు సోదరులు విమర్శిస్తారేగాని, వాస్తవపరిస్థితి లేమంటే సకాలంలో వర్షాయము, పరికరములు లభించవు అందుమూలమునే, యిట్టి అవకతవకలు కలుగుచూ వుంటాయి కౌన్సిలర్లుగాని, చైర్మనుగాని పరిస్థితులను అగుపులోకి తీసుకొనిరాలేరు అన్నారు పనులు సకాలంలో నెరవేరలేదనే ఆందోళన మూలముగా సిబ్బందిని తాము నొప్పించివుండవచ్చునని, తమకు వ్యక్తిగత ద్వేషమెవ్వరియందలేదనీ, యీకౌన్సులో వారేవైనా తప్పులు చేసియున్నయెడల క్షమించవలసినదిగా కోరారు ఎమర్జెన్సీ సమయములందు పూలగోన్ మెరీసు పని వేళలుకూడ పెంచిన వారందరికీ కౌన్సిలువారి గౌరవార్థం తేనీటివిందు చేశారు. (స్వ. వి.)

గ్రామ వైద్యులకు శిక్షణ

అ భా ఆయుర్వేద కాంగ్రెసు నిర్ణయం

గ్రామ వైద్య మహాసభలో లక్ష్మీపతిగారి ప్రకటన

ఏలూరు, నవంబరు 3 "గ్రామ వ్యవస్థలో, సమాజ, కరణం యెంత ముఖ్యమో, వైద్యుడు కూడ అంతే ముఖ్యం గ్రామంలో వైద్యుడు ఒక వ్యవస్థవంటి వాడిలో" అచంట లక్ష్మీపతిగారు, నేడిక్కడ జరిగిన గ్రామ వైద్య మహాసభలో ఉపన్యసిస్తు చెప్పారు గ్రామవైద్యులకు ఒకఉత్తమ సంప్రదాయానికి విశిష్టమైన సంస్కృతికి ప్రతినిధివంటివారు గ్రామంలోని మిగతా వ్యవస్థలతోపాటు, వైద్యవ్యవస్థకు కూడా తీవ్రదశ ప్రాప్తించింది అయితే అది యింకా బ్రతికేఉన్నది చాలా ప్రయోజనదాయకమైన కృషి కూడా చేస్తున్నది ఆయుర్వేద వైద్య పద్ధతి యీ దేశంలో చోటుపాతుకొని ఉన్నది అవకాశం దొరికితే, పరికొత్తగా చిగిర్చి పెరుగుతుంది భారత దేశం స్వతంత్రమైంది గనుక, ఆ అవకాశం లభించింది" అని అన్నారు

ఇటీవల జరిగిన అఖిల భారత ఆయుర్వేద కాంగ్రెసులో గ్రామవైద్యులకు గ్రామ పారిజాధ్యము, ఆరోగ్యవిభులు, ప్రసూతివైద్యము శిశుసంరక్షణ ప్రథమ చికిత్స, కొద్దిపాటి శస్త్రచికిత్స మొదలగువాటిల్లో శిక్షణ ఇవ్వడానికి తీర్మానింపబడిందని, ప్రతి ఆరు నెలలకు, గ్రామవైద్య పరీక్ష జరుపుటకు కూడా నిశ్చయింపబడిందని, ఈ తీర్మానాలు సారం మొదటి పరీక్ష ఏప్రిల్ నెలలో జరుగుతుందని పక్ష్మీపతిగారు చెప్పారు

కృష్ణా జిల్లాలో మేలి రకం గొర్రెల పెంపకం

నెల్లూరు పొట్టేళ్లను 50 కొనుటకు ఏర్పాట్లు

విజయవాడ, నవంబరు 2 కృష్ణా జిల్లాలో మేలురకము గొర్రెలను అభివృద్ధి చేయుటకు ఘనూరు రు 30,000ల ఖర్చుతో ఒక పథకాన్ని అమలు ఒరప నిశ్చయింపబడింది యీ పథకం 6 సంవత్సరాలపై విస్తరించి అమలు జరుపబడుతుంది ప్రసిద్ధిచెందిన నెల్లూరు జాతి గొర్రెపొట్టేళ్ళను తెచ్చి ముందుగా విజయవాడ తాలూకాలో మిశ్రమజాతి గొర్రెల పెంపకం కొన్ని గ్రామాలలో వెటర్నరీశాఖవారి ఆధ్వర్యంలో యివ్వబడుతవి

యీ పథకం క్రింద 50 పొట్టేళ్లను కొనుటకు తగిన యిర్పాట్లు జరిగినవని తెలుస్తున్నది (స్వ వి)

కాకినాడ ఆటలపోటీలో కొట్లాట

మరికొన్ని వివరాలు

కాకినాడ, అక్టోబరు 31 బుధవారం సాయంకాలం ఇంజనీరింగు కళాశాల ఆవరణలో ఫుట్‌బాల్ సెమి-ఫైనల్సు (ఇంటరీ కొల్లీజియేట్ ఆటల పోటీలు) లో పి ఆర్ కాలేజీ జట్టు ఇంజనీరింగు కాలేజీ జట్టును 1-0 గోల్సులో ఓడించెను ఈసందర్భములో ఉభయపక్షులకూ సంఘర్షణ జరిగినది (వార్తలోగడ ప్రకటంచబడ్డది)

లోగడ మరొకఆటలో ఇంజనీరింగు కాలేజ జట్టుగెలిచిన సందర్భమున వారు పి ఆర్ కాలేజ జట్టును హేళనచేయుట, తిట్టుట, గోంగూర చట్నీ వాళ్ళు అనుట జరిగియుండెనని యు, బుధవారంనాడు పి ఆర్ కాలేజీవారు గెలిచినప్పుడు "క్విట్ ఆంధ్ర" అనియు "సాంబార్" అనియు కేకలు వేయుగా ఉభయులకు మధ్య పోట్లాటలు జరిగి తీవ్రముగ కొట్టుకొనిరనియు తెలియుచున్నది ఇందులో నలుగురికి గట్టిగా దెబ్బలు తగిలెననియు అందులో యిద్దరు లెక్చరర్లుకూడ కలరనియు తెలియవచ్చినది ఇంజనీరింగు కాలేజులోని వంటవాళ్లు, వడ్డించేవాళ్ళు, కాకర్లు గంటెలతోటి, యితరయినప పూచంతలతో పి ఆర్ కాలేజ విద్యార్థులకు బలమైన గాయములు కలగచేసిరనియు, పి ఆర్ కాలేజీవిద్యార్థులు కూడ ఇంజనీరింగు కాలేజీవిద్యార్థులను పట్టుకొని కొట్టిరనియు, తీవ్ర సంఘర్షణ జరిగాక పోలీసువారు వచ్చి సర్దుబాటు చేశారనియు తెలిసినది దీని ఫలితముగ ఇది అరవ, ఆంధ్ర పోట్లాట క్రింద ఉద్రేకము కలిగినంగున ఇంజనీరింగు కళాశాలవారు ఇంక పోటీల నుంచి విరమించుకొంగుమని వెల్లడించేనట్లు కూడా తెలుస్తున్నది స్వ వి

పెకింగ్ శాంతిసభలో పాక్ భారతప్రతినిధుల ఒప్పందం

హాంకాంగ్, నవంబరు 2 కాశ్మీరు సమస్యను శాంతియుతంగా, నిష్పక్షపాతమైన కాశ్మీరుప్రజల కోటుద్వారా పరిష్కరించ ప్రయత్నించే వప్పందాన్ని పెకింగ్ ఆసియా, పెసిఫిక్ దేశాల శాంతిసభలో పాకిస్తాన్ భారతరాయబారవర్గాలవారు చేసుకున్నారని పెకింగ్ రేడియో నేడు ప్రకటించింది

ఈ ఉభయపక్షాల అమెరికన్ రాయబారవర్గ ఉపనాయకులు బ్యూటాన్ పెన్ రాయా ప్రసంగించేటప్పుడు నేపాలు ఆఫ్ఘనిస్తాన్ మిషన్ లిక్షలన్నీ నేపాల ప్రతినిధుల సమక్షమున ఈ వప్పందంపై సంతకాలు జరిగాయని తెలిపాడు.

హిమాలయంలోని సుమేరు శిఖరం

కనుగొన్నట్లు కెప్టెన్ ఓమా కొంత ప్రకటన

మసూరి, నవంబరు 3 పురాణ ప్రసిద్ధమైన హిమాలయ శిఖరం 'సుమేరు' ను తాను కనిపెట్టినట్లు రిటైర్డు మిలిటరీ ఆఫీసరయిన కెప్టెన్ ఓమ కొంతసేపటి క్రిందట చెప్పినట్లు 1947 సం॥ నుంచీ నైనికోద్యోగమునుండి విరమించిన తరువాత కెప్టెన్ ఓమా పర్వతారోహణలో శ్రద్ధవహించారు పురాణాలు పేర్కొన్న శిఖరాన్వేషణ కైలాస్ రేంజ్ పర్వత పంక్తులలో తిరిగారు యీ పర్వత పంక్తులపై తిరుగుతూ వుండగా ఘూరమణికి హారతుల్యంగా వున్నటు పురాణాలు వర్ణిస్తున్న త్రికోణాకారమయిన ఓ భూమి కనిపించిందని నేను యిక్కడికి వచ్చిన కెప్టెన్ ఓమా అంటున్నాడు

సుమేరుపర్వతం బదరీనాథ్, కేదార్‌నాథ్, గంగోత్రి శిఖరాల మధ్య ఉన్న పీఠభూమిలో ఉన్న ఒక శిఖరం ఈ పీఠభూమి పొడుగు దాదాపు 50 మైళ్లు ఉంటుంది ఈ శిఖరంపొడ నూర్యకిరణాలుపడినప్పుడు బంగారు వన్నెతో మెరిసిపోతూ ఉండి, సుమేరు పర్వతమన్న పేరును సార్థకం అవుతున్నదని కెప్టెన్ ఓమా అన్నారు సముద్రమట్టానికి 14 వేల అడుగుల ఎత్తున ఉన్న ఈపీఠభూమి అంతా మంచుతో కప్పబడి ఉన్నదిగాని, సుమేరు శిఖరంమీద మాత్రం మంచు ఏమీ లేదని ఆయన తెలియజేశారు

సుమేరు శిఖరానికి ఆయన గంగోత్రి, గోముఖ్ (గంగానదిపుట్టే మంచు సుట్టల మీదుగా వెళ్లారు మహాభారతంలో చెప్పిన క్షీరసాగర్, తపోవనం, నందనవనంఅనే శిఖరాలనుకూడా తాను ఆ పీఠభూమిలో కనిపెట్టానని ఆయన చెపుతున్నారు

బ్రహ్మకమలం

పీఠభూమికిజేళ్లే మారమంతా రకరకాల చెట్లతో నిండి ఉన్నదనీ, అందులో తాను పురాణ ప్రసిద్ధమయిన బ్రహ్మకమలాన్నిచూసి, కొన్ని పువ్వులను తీసుకుని వచ్చాననీ కెప్టెన్ ఓమా తెలియజేశారు ఈ కమలం లోపలి వైపున పాలతరకల రంగులోనూ, బయటివైపున బూడిదరాళిగా ఉన్న ఆకు పచ్చరంగులోనూ ఉంటుంది మంచి వాసన నిస్తుంది

ఈ సుమేరు ప్రాంతంలో అనేక ఖనిజాలు ఉన్నవనీ, తాను చాలా నమూనాలను పరీక్షకోసం పట్టుకుని వచ్చినట్లూ కెప్టెన్ ఓమా పల్లడించారు

బందీఖానానుండి ఖైదీ పరారీ

గద్వాలలోజరిగిన సంఘటన

గద్వాల, అక్టోబరు 29 26 వ తేదీ రాత్రి గద్వాల జైలునుండి వెంకటేశం అనే ఒక గొంగి తప్పించుకొని పారిపోయినాడు జైలు కాపలాదారులు మరునాడు వుదయం యీ వుదంతం కనుక్కున్నారు

కొన్ని రోజులక్రితం యీ ప్రాంతంలోని బల్లేరా అను గ్రామంలోజరిగిన దొంగతనాలతో సంబంధం వున్నట్లు తేలి యితడు అరెస్టుకావింపబడినారట

26 తేదీరాత్రి జైలు కాపలాదారు జైలుకు తాళంవేసి తాళంచెవిదగ్గర పెట్టుకొని నిద్రిస్తుండెగా వెంకటేశం యెట్లాగో ఆ కాపలాదారు మొలలోని తాళంచెవులుతీసి సంగ్రహించి తాళం తీసికొని బయటికివచ్చి తిరుగా తాళం వేసి పరారైనాడని అనుకొంటున్నారు స్థానిక పోలీసు అధికారులు వివరాలకు గట్టిప్రయత్నాలుచేస్తున్నట్లు తెలుస్తున్నది

గద్వాలప్రాంతంలో దొంగతనాలు

గద్వాల తాలూకా సక్కలపల్లి గ్రామంలోని గడకొండ సక్కలపల్లి రాముని బలగంవారి దొంగతనాలు, హింసలు యింకొపల్లెల్లో చెలరేగుచున్నట్లు వార్తలు వస్తున్నాయి ఈ జట్టుకు రహస్య నివాసాలు కర్నూలు నుండలంలోకూడ ఉన్నట్లూ, బారానికి నాలుగురోజులు కర్నూల్లో యీ జట్టువారుంటున్నట్లూ విశ్వసనీయంగా తెలుస్తున్నది

జిల్లాపుంలో రాజకీయ శిక్షణతరగతులు

అలంపూరు తాలూకా జిల్లాపురం గ్రామంలో ఈ 4 వ తేదీనుండి 8 వ తేదీవరకు రాజకీయ శిక్షణ తరగతులు పాగాపుల్లారెడ్డి (యం యల్ సి) గారి వేలేల్వంలో జరుగనున్నది ఈ తరగతులకు హైదరాబాదు ముఖ్యమంత్రి బూగుల రామకృష్ణారావు, మంత్రులు దేవీసింగ్ చౌహాన్, అన్నారావు, ప్రదేశకాంగ్రెసు అధ్యక్షులు స్వామిరామానంద తీర్థగార్లు ఆహ్వానింపబడినారు

పోస్టుజవానును కొట్టినందుకు 4 గురి అరెస్టు

బళ్లారి, అక్టోబరు 31 తిమ్మప్ప అను పోస్టుజవానును కొట్టినవేరంపై, ఎదురుదండగ గాంధీనగరంలో ఎల్లురిని అరెస్టుచేశారు ఈ కొట్లాట సందర్భంలో యిద్దరికి గాయములు తగులగా వారిని ఆస్పత్రిలోచేర్చారు.

క్రీడారంగం

నేషనల్ ఫుట్‌బాల్

బెంగుళూరు, నవంబరు 3 సంతోష్ ట్రాఫీ నేషనల్ ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలలో చెన్నపట్నం జట్టు, బొంబాయి జట్టుమధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్సు మళ్ళీ 'డ్రా' అయింది ఎవ్వరూగోలుచేయలేదు ఈ జట్లుమధ్య డ్రా జరగటం ఇది నాలుగోసారి

మద్రాసు జట్టుకు చెందిన కిట్టు (కృష్ణస్వామి 18 సం॥) ఇక్కడి ఆటల్లో చూపుతున్న ప్రతిభకు జి హూవర్ అనే క్రీడాభిమాని ఒక బండికప్పును ఈ వేళ బహూకరించారు మైసూరు విద్యాశాఖ డైరెక్టర్ శె బి మల్లారాధ్య దీనిని అందజేశారు

మద్రాసు కాలేజీల ఆటలపోటీలు

మద్రాసు, నవంబర్ 3 మద్రాసు ఇంటర్ కాలేజియేట్ ఫుట్‌బాల్ పోటీలలో నేడు మెడికల్ కాలేజ గ్రౌండ్సులో జరిగిన సెమిఫైనల్సులో వెటరినరీ కాలేజి లా-కాలేజిని ఒక గోలు తేడాతో ఓడించింది (2-1) ఫైనల్సులో వెటరినరీ కాలేజి పచ్చయ్యప్ప కాలేజితో పోటీచేస్తుంది

టర్నిస్—ఇంటర్ కాలేజియేట్ క్రిస్టియన్ పోటీలలో క్రిస్టియన్ కాలేజ ఈ వేళ ఇంజనీరింగ్ కాలేజిని ఓడించింది దీనితో క్రిస్టియన్ కాలేజీ ఆడే 6 పోటీలు ముగిసినవి ఇందులో 3 పోటీలలో క్రిస్టియన్ కాలేజి గెలిచింది

హాకీ—నేడిక్కడ ఆర్ట్స్ కాలేజి గ్రౌండ్సులో లయోలా కాలేజీ రెండు గోలుల తేడాతో క్రిస్టియన్ కాలేజిని ఓడించి (3-1) ఇంటర్ కాలేజియేట్ హాకీ సెమిఫైనల్సులో ప్రవేశించింది పచ్చయ్యప్ప కాలేజి గ్రౌండ్సులో ఇంజనీరింగు, ప్రెసిడెన్సీ కాలేజీలకు జరిగిన పోటీ డ్రాఅయింది (1-1)

జూనియర్ హాకీ

నేటిసాయంత్రం రాజేంద్రసింహజీ స్టేడియంలో జరిగిన జనరల్ రుద్రా ట్రోఫీ జూనియర్ హాకీటూర్నమెంటు క్వార్టర్ ఫైనల్సులో సిటీ ఆర్ఫన్స్ ఎస్పైలం జట్టు మద్రాసు బ్లూస్ 'బి' జట్టును రెండుగోలుల తేడాతో ఓడించింది (3-1) ఎస్పైలం ఆట గాడు హెచ్ బాన్‌జార్ ఈ మూడు గోలులనూ చేశాడు

లోతుమణకలో రికార్డు

కాప్రీ (ఇటలీ), నవంబరు 2 నీటి అడుగున మునిగి చేపలు పట్టటంలో ప్రపంచ చాంపియన్‌అయిన రైమాండ్ బుచర్ నిన్న 39 మీటర్ల లోతు (127 9 అడుగులు) వరకూ మునిగి లోతుమణకలో కొత్త ప్రపంచ రికార్డును స్థాపించాడు 39 మీటర్ల దళసరి గాఉన్న నీటి ఒత్తిడికి కళ్లూ చెవులూ దెబ్బ తినకుండా అతడొక శిరస్త్రాణాన్ని పెట్టుకున్నాడు నీళ్లలో ఈత టానికి వీలుగా, బాతుకాళ్లవలె ఉన్న చేతి మేజోళ్లనూ, కాళ్లకు, తెడ్లవలె ఉండే జోళ్లనూ ధరించాడు

కాప్రీకి సమీపంలో ఉన్న సముద్రంలో ఇతడు ఈ విధంగా చేశాడు ఇతడు ఇటలీ వినూత్న దళంలో లెఫ్టినెంటు

పాకాల ఫుట్‌బాల్

తిరుపతి, నవంబర్ 3 పాకాల యంగ్ మెన్స్ అసోసియేష

కాకినాడ మ్యునిసిపలు గరల్సు హైస్కూలు భవన ప్రారంభోత్సవం

కాకినాడ, నవంబరు 2 స్థానిక మ్యునిసిపలు గరల్సు హైస్కూలు నూతనభవన ప్రారంభోత్సవము శ్రీ ముప్పలికంటి తిరుమలరావుగారిచే అక్టోబరు 30 వ తేదీ సాయంకాలం జరుపబడినది ఈ భవనము నిర్మించుటకు సుమారు లక్షరూపాయలు ఖర్చు అయినవి

ప్రస్తుత మ్యునిసిపలు చైర్మన్ శ్రీ యింటు సీతాపతిరావు, వైస్ చైర్మన్ మండలీక సత్యనారాయణ, శ్రీ వి రాఘవాచారి, యం పూరి వెంకటరమణ, రాజాలి వెంకట్రావుగార్లు మ్యునిసిపలు కౌన్సిలు చేసిన మహత్తర కార్యాలలో ఇదొకటని అన్నారు

శ్రీ తిరుమలరావుగారు తమ ప్రసంగంలో చైర్మన్ గారు నగర అభివృద్ధికి చేసిన కృషి ప్రశంసించి, ఈ బాలికోన్నత పాఠశాల త్వరలోనే కాలేజీగా మారగలదని ఆశిస్తున్నామన్నారు శ్రీ జి లు మూరినవనియు, జనసామాన్యంలో గొప్ప చైతన్యము కలిగినదనియు, ఉత్తమశ్రేణికి చెందిన వారున్నకొనేవారు తమ భవనములను మార్చుకొని కాలపరిణామమునకు లోనగవలెననియు హెచ్చరించారు తాత్కాలికముగ కాంగ్రెసుకు పరాజయమన్న కలిగినప్పటికి యీ రాష్ట్రమున కమ్యునిస్టు ప్రాబల్యము తగ్గి మళ్లీ కాంగ్రెసు జయముపొందే పరిస్థితు లేర్పడినవని ఆశాభావం వెల్లడించారు

నిర్గత వ్యక్తులు చైర్మన్ గారి సేవను ఉగ్గడించుచూ, నీటి సరఫరాస్కీముకు (౨౫ లక్షల రూపాయల అంచనా), భారీకోన్నత, పాఠశాల ఏర్పరచుటకు, దానికి సూతనభవనము నిర్మించుటకు గాంధీనగర మిడిల్ స్కూలు హైస్కూలుగా చేయుటకు, (వచ్చే జులైనుంచి) యినకను నగరంలో అన్ని రోడ్లు తారు వేయించుటకు, కొన్ని రోడ్లు సిమెంటు కాంక్రీటుమీగా వేయుటకు పూనికతో పనిచేయుమని ప్రజలకు విజ్ఞప్తి చేశారు

బాలికల వినోద ప్రదర్శనములను శ్రీ, ప్రధానోపాధ్యాయిని శ్రీమతి చూడామణి గారి వందనములతో నూ కార్యక్రమం ముగిసినది

ప్రకటన

ఉపాధ్యాయులు - విద్యార్థులు - విన్నములకుపకరించు 7-18-17-19 చేతి భాగింపబడుటకు సూత్రములు కనిపెట్టబడినవి 8 ఎనిమిది అణాలు పంపి పొందవచ్చును లక్కా భీమన్న, శీదరు ఉరవకొండ అనంతపురం జిల్లా

వేలం అమ్మకము

మద్రాసు, టంకసాల వీధిలోని బిలువగల ఇండ్లు, గ్రౌండు నంబరు 58, 60 సు, 12-11-1952 తేది మధ్యాహ్నం 1-30 గంటలకు మద్రాసు హైకోర్టులోని అఫిషియల్ అసైనీయొక్క ఛేంబరులో ముత్రే & కంపెనీవారిచే బహిరంగ వేలములో అమ్మబడును పై ఆస్తులు కే ఏ గోపాలచెట్టి ఇక్సా ల్వేసీ తాలూకు ఐ బి సెం 35/52 కు సంబంధించినవి

దక్షిణ రైల్వే

బళ్లారి జిల్లా పూతలపట్టు, రాణిపేట్టా స్టేషనులమధ్య 13/4-5 మైలువద్ద నెం 589 వంతెన తిరుగా కట్టుటకు టెండర్లు

పై పనికి సీలువేసిన టెండర్లు నైనూరు దక్షిణరైల్వే, రీజనల్ ఇంజనీరుగారిచే 19-11-1952 తేది మ॥ 3 గంటల వరకు దాఖలు చేసికొనబడును

టెండర్లు నిర్ణీతపారములో ఉండవలెను పదకు టెండరు ఫారములు వాటి ఖరీదుక్రింద రు 10/-లు (పదిరూపాయలు మాత్రమే) నైనూరు దక్షిణ రైల్వే, రీజనల్ అకౌంట్సు ఆఫీసరుకు చెల్లించి, పదర దనీగున చూపించి, మైసూరు, దక్షిణ రైల్వే రీజనల్ ఇంజనీరువారి ఆఫీసువద్ద పొందవచ్చును,

టెండరు ఫారములు 18-11-1952 తేది మంగళవారము మధ్యాహ్నము 3 గంటలవరకు జారీ చేయబడును

టెండర్లు సూచనులలో సైనను టెండరు ఫారముల ఖరీదు వాపసు చేయబడదు

నైనూరు, దక్షిణ రైల్వే, రీజనల్ అకౌంట్సు ఆఫీసరుగారికి ముందుగా బయానా సొమ్ము రు 420/- లు 17-11-1952 తేది సోమవారం మధ్యాహ్నం 3 గంటలలోగా చెల్లించవలెను

టెండరు దాఖల్లు తమ టెండర్లకో రాబడి పన్ను చెల్లుబడి సర్టిఫికెటును బరిజినలులో పంపవలెను

కనీసపు టెండరును గాని, మరియే టెండరును గాని అంగీకరింపవలసిన బాధ్యత రీజనల్ ఇంజనీరుగారికి లేదు

32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో (రజిస్టర్డు)
సర్వమేహ చర్మరోగ నిపుణులు
కుష్ఠు, బొల్లి కిగ్యారంటీచికిత్స
కేసులాగు ఉచితము
రెడ్డి అండ్ కో, గోపాలపురం
(వయాతణుకు, పశ్చిమగోదావరి జిల్లా)

కొల్లేటిప్రాంతంలో సార్వా, దాళ్వా పంటల కనువైన వరి వంగడాలు

పూళ్ల పరిశోధనా కేంద్రం సాధించిన ఫలితాల వివరాలు

ఏలూరు, నవంబరు 2 ఏలూరు తాలూకా పూళ్ళ గ్రామంలో స్థాపింపబడిన 'లోతునీటి వరి వంగడముల పరిశోధనా కేంద్రాన్ని' సందర్శించేందుకు ఎదురాసు ప్రభుత్వ వరి పంట నిపుణులు శ్రీ ఎం బి బి నరసింగరావుగారు ఈ ఉదయం పూళ్ళ వచ్చారు వారితో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ డి హనుమంతరావు, వారి సహోద్యోగి శ్రీ ఎక్ వి కళ్యాణసుందరంగార్లు కూడా ఉన్నారు

పశ్చిమగోదావరి జిల్లాలో ఏలూరు, తాడేపల్లిగూడెం, భీమవరం తాలూకాలకూ, కృష్ణా జిల్లాలో కైకలూరు, గుడివాడ తాలూకాలకు విస్తరించి ఉన్న కొల్లేరు ప్రాంతంలో, ప్రతి సంవత్సరం, ప్రధానపంట వరి సస్యం, కొల్లేటి ముంపుకు లోనై నష్టపడిపోతోంది ఈ ముంపును లెక్కచేయకుండా, సరియైన పంటనిచ్చే వరి వంగడం తయారుచేసే నిమిత్తం ఈ పరిశోధనా కేంద్రం 2 సంవత్సరాల క్రిందట నెలకొల్పబడింది ఈ కేంద్రంలో లోతు నీటిలో పైతం పెరగగల వరి రకాలను, విదేశాలనుండి ముఖ్యంగా సయాం దేశంనుండి తెప్పించి, వానిని ఈ ప్రాంతపు వాతావరణ పరిస్థితులకనుగుణంగా తయారు చేసేందుకు పరిశోధనలు జరుపబడుతున్నాయి ఈ కేంద్రంలో తయారైన కొన్ని రకాలు గత సంవత్సరం వచ్చిన కొల్లేటి ముంపుకు బాగా తట్టుకొని మంచి ఫలితాలను యిచ్చాయి ఈ సంవత్సరం కూడా రైతుల భూముల్లో వానిని పండించడం జరిగింది అక్కడా మంచి ఫలితాలే యిచ్చాయి ఈ రకాలు కొల్లేటి ప్రాంతంలో మొదటి పంటకు చాలా ఉపయుక్తంగా ఉంటాయనీ, ప్రస్తుతం అనిశ్చితం అని ప్రజలను కుంటున్న మొదటి పంట సాగు ఫలప్రద మయ్యేట్లు చేయగలవనీ ఆశింపబడుతోంది

రెండవపంట విషయంలో కొల్లేటి ప్రాంతమంతా ఎక్కువగా "నల్లార్లు" అనే వరి పండింపబడుతోంది ఈ నల్లార్లు ధాన్యం పైకి వల్లగానూ, బియ్యపుగింజ మోటుగానూ ఎర్రగానూ ఉండడమే కాకుండా, దాళ్వా పంట చివరి తరుణంలో సంభవించే నీటి యెద్దడి తట్టుకోలేక పంట నష్టానికి గురి అవుతోంది ఈ కేంద్రంలో ఈ నల్లార్లకూ, మరికొన్ని మంచి తెల్ల బియ్యపు వరి రకాలకూ సంతకం చేయబడి, ఒక క్రొత్త రకం సృష్టింపబడింది దీనికి క్రాస్ 60 అనే పేరివ్వబడింది ఈ వరిరకం, ధాన్యం తెల్లగానూ, సన్నగానూ, బియ్యం తెల్లగానూ ఉండడమే కాకుండా, నల్లార్లకన్నా ముందుగా కోతకు వస్తుంది, అంగుపలన నల్లార్లకు సంభవించే నీటి ఎద్దడి తగలనందువల్ల, పంట నిశ్చితంగా పండడమే కాకుండా పంటరాలు బడిలోకూడా, నల్లార్లకన్నా మెరుగుగా కన్పగుతోంది ఈ వంగడాన్ని ఈ సంవత్సరం విత్తనం నిమిత్తం విరివిగా పండించే ఏర్పాట్లు జరుగుతున్నాయి ఈ విత్తనం, 20, 25 రోజులకు ఆకు మడిలోంచి తీయాలనీ, జనవరి ఆఖరు వారంలో ఊడుసే మంచి ఫలితం లభిస్తుందనీ తెలుస్తోంది

కొల్లేటి గ్రామాల్లో చేపలు పట్టుకొనుటకు లైసెన్సులు

రద్దుచేయాలని రైతు కమిటీ విజ్ఞప్తి

గత 28 తేది కొల్లేట రైతుల కమిటీవారు సమావేశమై కొల్లేట గ్రామాలలో చేపలుపట్టుకునే లైసెన్సు దార్లపై కొల్లేటలో దాళ్వా దొడ్లు దార్లవలన ఇంజరుదార్లవల్లను యెట్ట ఆటంకము లేకుండా చేపలు పట్టుకునే అవకాశం కల్గింపవలెననీ, ఇంజను దార్లు తమ దొడ్లలోని చేపలు పట్టే హక్కు స్వయంగా వేలం వేసికొనే పద్ధతిని నిరోధించాలనీ తీర్మానించారు

గుడివాకలంకలో ఇంజను దార్లు తమలో తాము తగాయిదా పడి, 3 ఏండ్ల నుండీ వ్యవసాయం చేయలేదు గనుకనూ, గ్రామస్థులు తామే స్వయంగా యింజను పెట్టి సాగు చేసికొనేందుకు సిద్ధంగా ఉన్నారు గనుకనూ, అగ్రామంతాలూకు భూములు గ్రామస్థులకే గ్రాంటు యిచ్చి, అధికారోత్పత్తికి తోడ్పడవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుచున్నారు

చేపలుపట్టడానికు జవనా ధారం గా బతుకుతూన్న కొల్లేట ప్రజలపైన 15/- లైసెన్సు ఫీజు విధించడం దారుణం గనుక ఈఫీజు రద్దుచేయవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు

కొల్లేటలో మావులకట్లలో 50 గజముల భూమి ఉంచాలి అనే నియమం ప్రభుత్వం విధించరాదనీ లేకుండా చేసి పట్టాలనీ గ్రామాలు రద్దు చేయవలసిందనీ ప్రభుత్వాన్ని కోరారు. స్వ. వి.

(స్వ. వి.)

ప. గోదావరిలో సాగుకు లాయక్కైన బంజర్లు

బీదలకు పట్టాలివ్వాలనిఅభ్యర్థన

ఏలూరు తాలూకా బంజరు రైతుసభ తీర్మానాలు

ఏలూరు, అక్టోబరు 31 ప. గోదావరి జిల్లాలో ఉన్నట్టి వేలకొలది సాగుకు అనువయ్యే బంజరుభూములను వ్యవసాయ కూలీలకు పట్టాలనిమీద యిచ్చి, వారు వ్యవసాయం చేసేందుకు సాయం చేస్తే, ప్రభుత్వం తన "అధికారోత్పత్తి" ప్రణాళికను చాలా వరకూ సాధించినట్లౌతుందని ఈ నెల 26వ తేదీన జాలిపాడిగ్రామంలో జరిగిన ఏలూరు తాలూకా బంజరుభూముల రైతులసభలో శ్రీ కొండ్రు సుబ్బారావుగారు ఎం యు పి పుస్తకసిం చారు సభకు తాలూకాలో 50 గ్రామాలనుండి 200 మంది ప్రతినిధులు హాజరయ్యారు శ్రీ గారపాటి సత్యనారాయణ, ఎం, ఎల్ ఏ శ్రీ అన్నె వెంకటేశ్వరరావు శ్రీ కుమ్మర కోటేశ్వరరావు, వగైరాలు పాల్గొన్నారు

శ్రీ సుబ్బారావుగారు మాట్లాడుతూ వ్యవసాయకూలీలు, రైతులూ 10, 12 సంవత్సరాలనుండీ భూములు బాగుచేసికొని సాగుచేసి కొంటున్నాకూడా, వానికి పట్టాయివ్వడంలేదు సరికదా, వారిని పేనాల్టీలతోనూ, పంటలవేలాలతోనూ బాధిస్తున్నారు కనుక ఈ ప్రయోజనాలను సాధించేందుకు అందరూ సమష్టిగా ప్రయత్నించేయాలి అన్నారు

"కొవ్వలి, పోతునూరు, చాటపర్రు జాలిపూడి గ్రామాలలోవున్న వందలాది ఎకరాల బంజరుభూములను, వంటనే పేదరైతులకు, వ్యవసాయ కూలీలకు శాశ్వత పట్టాలమీద యివ్వవలసిందనీ, వాటిని బీదలు సాగుచేసికొనే నిమిత్తం, దీర్ఘ వాయిదాలమీద అవసరమైన అప్పు ఇవ్వవలసిందనీ ఇండ్ల స్థలాలు లేని వారందరికీ వంటనే యిండ్ల స్థలాలు మంజూరు చేయవలసిందనీ, పంటల అనంతరంకూడా కౌకబియ్యం డిపోలు ఎత్తివేయవద్దనీ, ఆహారధాన్యాలపై తిరిగి కంట్రోల్లుబిధించి ధాన్యాల కేకరణ బాధ్యత ప్రభుత్వమే స్వీకరించాలని, పంచాయతీ ఎన్నికలు బహిరంగంగా కాక రహస్యంగా జరిగించాలనీ తీర్మానాలుచేశారు

ఈ విషయాలపై కృషిచేసేందుకు ఒక ఉపసంఘం నియమింపబడినది దానికి నేతల పోతరాజు కార్యదర్శి

"జిల్లాబోర్డు అధ్యక్షునికీ, నాకూ వ్యక్తిగత భేదాభిప్రాయాలే వీ లేవు"

ప. గోదావరిజిల్లా కాంగ్రెసు అధ్యక్షుని ప్రకటన

"కొందరు జిల్లాబోర్డు సభ్యులు ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షునికి పంపిన మహజరులో నాకూ, పశ్చిమగోదావరి జిల్లాబోర్డు అధ్యక్షునికి ఏదో వ్యక్తిగత అభిప్రాయ భేదాలున్నాయని పేర్కొనడం చాలా ఆశ్చర్యకరంగా ఉంది, వాగ్చేసిన ఆరోపణ పూర్తిగా సత్యదూరం బోర్డు అధ్యక్షునికీ నాకూ ఏమీ వ్యక్తిగత భేదాభిప్రాయాలు లేవు" అని ప గోదావరి జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ అల్లూరి బాపినీడుగారు ప్రకటించారు

"నేనూ గమనించేదీ, ఈ సందర్భంలో కాంగ్రెసు ప్రతిష్ఠ కాపాడడమే నా ఉద్దేశం అయినా, ఈ విషయమై వివరాలు, పార్టీకి సంబంధించినవి కనుక యిచ్చట వెల్లడింప వలకాశం లేదు" అన్నారు (స్వ వి)

జగ్గయ్యపేట పంచాయతీబోర్డు

53-54 బడ్జెట్ ఆమోదం

జగ్గయ్యపేట, నవంబర్ 2 స్థానిక పంచాయతీబోర్డు సభ్యులు కట్టమూరి రామారావుగారి అధ్యక్షతక్రింద సమావేశమై 1953-54 సంవత్సరమునకు బడ్జెటు 1952-53 సం॥ రిసైజు రు బడ్జెటు రోడ్లమరమ్మతు ఖర్చులు ఆమోదించారు (స్వ వి)

దేవునివద్దరూడ విరాళం పుచ్చుకొన్న కమ్యూనిస్టు ఘనుడు

జనగాం, అక్టోబరు 30 అప్పారావు అనే జనగాం కమ్యూనిస్టు ఈ తాలూకాకు చెరిన జడికల్ ఆలయంలోని శ్రీ రామచంద్ర స్వామివద్ద 10 రూ॥ ల విరాళం వసూలుచేసినట్లు, ఇటవల (అక్టోబర్ 16 తేదీన) దేవాలయ నూతన కమిటీ చార్జీతీసుకుంటున్న స్వాములు, చార్జీలో వచ్చిన ఒక రసీదు తెలుపుతున్నది

17 వ నెంబరు గల ఆ రసీదు శ్రీ రామచంద్రస్వామి పేర 2-2-52 న వ్రాయబడినది దీనిపై అప్పారావు గారి సంతకం కలదు. డబ్బు అప్పగింతలు ఇచ్చినట్లు చెప్పుతున్నారు. స్వ. వి.

కోలవెన్నులో పంచాయతీ బోర్డు ఆస్పత్రి

మంత్రి శంకరరెడ్డిగారిచే ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, నవంబరు 2 'అధ్యక్షుని హోదాకు సమానమైన హోదాగల కార్యనిర్వహణాధికారి, పురపాలక సంఘాల, మేజరు పంచాయతీలలోని అనుభవాలనుబట్టి, మైనర్ పంచాయితీలకు బలవంతముగా నియమించుట న్యాయముకాదని' కృష్ణా జిల్లా కోలవెన్ను గ్రామ పంచాయతీ బోర్డువారు స్థానిక స్వపరిపాలన శాఖామాత్యులు శ్రీ నాయకంటి శంకరరెడ్డిగారికి అక్టోబరు 29 వ తేదీన ఆలుకుంటు వచ్చినప్పుడు సన్మానపత్రం సమర్పిస్తూ విజ్ఞప్తి చేశారు

పంచాయతీ ఆసుపత్రిభవన ప్రారంభోత్సవం చేయుటకు మంత్రి శ్రీ శంకరరెడ్డిగారు ఆ గ్రామం వచ్చారు గ్రామ కాంగ్రెసు కోఆపరేటివ్ మార్కెటింగు సొసైటీ కృష్ణదేవరాయధర్మ పుస్తక భాండాగారము, మా ఫ్రైమరి పాఠశాలోపాధ్యాయుల తరిపున సన్మానపత్రాలు సమర్పింపబడ్డవి

పంచాయతీబోర్డు తరపున అధ్యక్షులు శ్రీ చోడవరపు మధుసూదనరావుగారు తమ గ్రామానికి విద్యుచ్ఛక్తిని సప్లయి చేయించాలనీ, విజయవాడ-కంకిపాడు బస్సుమార్గాన్ని కోలవెన్ను గ్రామంవరకు పొడిగించేయేర్పాటు చేయించాలనీ, మంత్రిగారిని కోరారు

పంచాయతీ ఆసుపత్రి భవన నివేదికను సమర్పిస్తూ శ్రీ మధుసూదనరావుగారు దాతలందరికు కృతజ్ఞతలెల్పారు కీ॥ శే॥ వల్లభనేని వెంకట్రామయ్యగారు 25 సెంట్ల స్థలమును, ఉచితంగా యిచ్చారనీ, కంచర్ల రామకృష్ణయ్యగారు, కంచర్ల వెంకట్రామయ్యగారలు మరికొంత స్థలాన్నిచ్చారనీ, డాక్టరు పుల్లయ్యగారు సుమారు పదినేల రూపాయలు విరాళంగా వసూలుచేసి భవన నిర్మాణానికి పూనుకున్నారని, ఆ ధనం చాలకపోయిందనుక యావత్తు స్థలమును, భవనమును పంచాయతీబోర్డువారు తీసుకొని ఎనిమిదివేల రూపాయలు ఖర్చుపెట్టి భవనం నిర్మించారని తెల్పారు

మొట్టమొదట్లో యీ భవనంలో ప్రసూతి, శిశుపోషణ చికిత్సాలయం నెలకొల్పనుద్దేశింపబడిందిగాని, తరువాత జిల్లాబోర్డు రూరల్ డిస్పెన్సరీని మార్చారని, కాని చాల గ్రామాలకు కూడలిగానున్న యీ గ్రామంలో ప్రసూతి ఆసుపత్రి అవసరం ఎంతయినా ఉంటుందని, దానిని స్థాపించవలసిందిగా జిల్లాబోర్డువారిని, ప్రభుత్వమువారిని కోరారు

శ్రీ అడుసుమల్లి నాగయ్య అండ్ బ్రదర్సువారు 1,500, యార్లగడ్డ ఈశ్వరమ్మగారు 1,000, కంచర్ల కోటమ్మగారు 1,000, కంచర్ల రమణమ్మగారు 790 సుమ్మడి బుల్లెమ్మగారు 550 రూపాయలు, తిదితరులు ఉదారంగా విరాళాలిచ్చారని శ్రీ మధుసూదనరావుగారు అన్నారు

శ్రీ శంకరరెడ్డిగారు స్వాగతపత్రాలకు సమాధానమిస్తూ ప్రజోపయోగకర కార్యక్రమాలకు ప్రజలంతా విరాళాల ద్వారాను, స్వయంకృషివల్లనూ దోహదం చేయటం అభినందనీయమని అన్నారు గతాలలో ప్రసూతివైద్యాలయాలు ఎక్కువగా అవసరమని, ప్రజలంతా సహకారభావంతో కృషి చెయ్యాలనీ విజ్ఞప్తి చేశారు

భూము లన్నిటినీ మరింత సారవంతంచేస రైతులూ, వ్యవసాయ కూలీలు కలిసి కట్టుగా కృషిచేసి అధికోత్పత్తికి తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు

ఈ సభకు అధ్యక్షతవహిస్తూ జిల్లాబోర్డు అధ్యక్షులు శ్రీ కాకాని వెంకటరత్నంగారు, తగినంతమంది ఆడ డాక్టర్లు దొరకటంలేదనీ, యీ ఆసుపత్రికి ప్రస్తుతానికి ఒక నర్సును నియమించగలమనీ అన్నారు

నవాబుపేట ఇందిరాగాంధీ దళానికి చెందిన సరోజినీదేవి, అహల్యాదేవి, నాగమణిగారలు 'గాంధీ జీవితాన్ని' బుర్రకథగా చెప్పారు

నెల్లూరులో ఉప్పుడు బియ్యంసరఫరా

ప్రభుత్వానికి పురపాలకసంఘ విజ్ఞప్తి

నెల్లూరు, నవంబరు 1 ఈ పూరిలో ఉప్పుడు బియ్యం సరఫరా చేస్తున్నారనీ, ఇక్కడి ప్రజలకిని వాడరు కనుక చిన్నపబియ్యం సరఫరాచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ పురపాలకసంఘంవారు తీర్మానించారు

పురపాలకసంఘం కడిపటి సమావేశమున్న ఆనెం వెంకు సుబ్బారెడ్డిగారి అధ్యక్షతలను జరిగింది నెల్లూరు పౌత్ సేవసేవద్ద గల లెవల్ క్రాసింగును పిపర్ బ్రడ్డి కట్టాలని రైల్వేవారిని కోరుతూ తీర్మానించారు (స్వ వి)

నెల్లూరు శివాలయం కొపలావాని హత్యకెసు కొట్టివేత

నవంబరు 2వ ఈ పట్టణంలోని మూలపేట శివాలయంలో, 8-10-51 తేదీ రాత్రి, కాపలాకాస్తున్న పెంచలయ్యను, తలపై రాయివేసి హత్యచేశారని నేరంమోపి, కన్నిగాడి, మునివ్వామిగారపై పెట్టినకేసు, [illegible] జడ్జి బర్రోజా కొట్టివేసి, ముద్దాయిలుగా చేర్చబడినవారు నిర్దోషులని తీర్పుచెప్పారు. (స్వ. వి.)

ప. గోదావరి జిల్లాబోర్డు కార్యాలయ భవనాల శంఖుస్థాపన

స్వంతభవనంలేని లోటు తీరినందుకు అధ్యక్షులు దాసుగారి సంతసం

(స్వకీయ విలేఖరి)

ఏలూరు, నవంబరు 1 ప్రభుత్వం వారిచే ఒకరోడ్ క్వార్టర్సు సమీపంలో ఈ మధ్యనే నూతనంగా యివ్వబడినస్థలంలో ప గోదావరిజిల్లాబోర్డు కార్యాలయ భవనాల శంఖుస్థాపన ఈ సాయంకాలం బోర్డు అధ్యక్షులు శ్రీ మాగంటి సీతారామదాసుగారిచే జర్పబడింది ఈ సందర్భంలో జరిగిన సమావేశానికి జిల్లాకలెక్టరు జె పి ఎల్ గ్విన్ అధ్యక్షతవహించారు

జిల్లా హైస్కూల్ డివిజనల్ యింజనీరు శ్రీ మూలవరావు నాయుడుగారు శ్రీ దాసుగారిని శంఖుస్థాపన చేయవలసిందని ఆహ్వానిస్తు, జిల్లాబోర్డు ఎర్పడి 25 ఏండ్లకుపైగా అయినా, యింతివరకూ, కార్యాలయానికి స్వంతభవనం నోచుకోని జిల్లాబోర్డు రాష్ట్రంలో యిగొక్కటే అన్నారు జిల్లాబోర్డు భవనాలనిమిత్తం చాలా కాలం క్రిందటే ప్రభుత్వంవారు స్థలం మంజూరుచేశారు కాని, 1936 లో జిల్లాబోర్డు విభజన జరగడం, మళ్ళీ 1938 లో విభజనరద్దయి, రెండుగా ఉండినబోర్డు ఒక్కటికావడం, యింతిలో రెండో ప్రపంచయుద్ధం సంభవించి నిర్మాణావసరమైన పరికరాలు లభించకపోవడం, ధరలు విపరీతంగా పెరిగిపోవడం, ఈకారణాలవల భవననిర్మాణం నిద్రాణంగా ఉండిపోయింది మళ్ళీ 1951 లో ప్రభుత్వంవారు బోరు రైల్వే సెస్సునిధిలోనుంచి రు 868,000 ఇందు నిమిత్తం ఖర్చుచేయడానికి అంగీకరించి సంగువ ఒంటనే ఎస్టిమేట్లుప్లాను తయారుచేసి, అదివరకు ప్రభుత్వంవారిచ్చిన స్థలంలో భవననిర్మాణం ప్రారంభింపబడింది, కాని తర్వాతి ఆస్థలం సెంట్ ఛారసాస్ బాలికాపాఠశాలకు యిచ్చివేయడంవల్ల, భవననిర్మాణం ప్రస్తుతం ప్రభుత్వం యిచ్చిన ఈ కొత్తస్థలంలో ప్రారంభింపబడుతోంది భవనానికి 2 అంతస్తులుంటాయి మొత్తం భవనం విస్తీర్ణం 12444 చ॥ అ॥ లుంటుందని అన్నారు

శ్రీ దాసుగారు శంఖుస్థాపన చేసి, ఈక్రిందివిషయాలు చెప్పారు రాష్ట్రంలో అన్ని జిల్లాబోర్డులూ స్వంతభవనాలుకల్గి ఉండగా, ప గోదావరిజిల్లాబోర్డు ఒక్కటే అలాలకలిగి ఉండకపోవడం విచారకరమనీ, ఆలోటు భర్తీచేయగల్గినందులకు చాలా సంతోషంగా ఉన్నదన్నారు

ఇదివరలో జిల్లాబోర్డువారు ఛారిపాస్ పాఠశాలకు స్థలం యిచ్చిన సందర్భంలో, తానా ఉద్దేశానికి వ్యతిరేకనని ప్రచారం జరపబడుతోందన్నారు అంతకన్నా సత్యదూరమైన విషయంలేదు సెంట్ ఛారిపాస్ హైస్కూలువారీ తాలూకా శ్రీ విద్యాభివృద్ధికి అమితకృషి చేస్తున్నారు మొదట్లోనే వారికా స్థలం యిచ్చివేసేందుకు బోర్డు అంగీకరించినా ప్రభుత్వం ఎట్టి శ్రద్ధా తీసికోనందున నిద్రపోతున్న ప్రభుత్వయంత్రాన్ని ప్రజాభిప్రాయాన్ని కదల్చి పనిచేయించే ఉద్దేశంతోనూ, బోర్డువారికీ పాఠశాలవారికీకూడా స్థలం లభింపచేసే ఉద్దేశంతోనూ తాముభవన నిర్మాణానికి తొందరపడి పని చేయించామన్నారు ఆమాట ఈరోజున రుజువైంది స్థలమేకాక, రు 40 వేలుకిమ్మటుచేసే భవనాలుకూడా బోర్డు ఉచితంగా పాఠశాలకు దానంచేసింది బోర్డు కాలపరిమితి అయిపోయి, పొడిగింపబడిన తరుణంలో తమ శంఖుస్థాపన చేయగల్గడం, ప్రముఖులందిరూ ఆశీర్వదించడం తమకు చాలా సంతోషం కలిగించింది అన్నారు

తర్వాతి శ్రీ తుమ్మలపల్లి వీరభద్రరావుగారు మాట్లాడుతూ, గత 8 సంవత్సరాలుగా బోర్డుపరిపాలనను కనుసమర్థతతో నిర్వహించిన శ్రీ మాగంటసీతారామదాసుగారే, బోర్డుభవన నిర్మాణాన్ని ప్రారంభించేందుకు అర్హులనీ, వారికా అవకాశం కల్పించేందుకే నేనా అన్నట్లు, అనుకోనివిధంగా బోర్డుల జీవితపరిమితి పొడిగించబడిందని అన్నారు శంఖుస్థాపనచేసిన దాసుగారే, భవన ప్రారంభోత్సవంకూడా చేసే అవకాశం కలగగలదని ఆశిస్తున్నామన్నారు

తర్వాత డా॥ మూలూపూరు రంగయ్య, శ్రీ ఎం కోటయ్యనాయుడుగార్లు మాట్లాడారు వచ్చిన అతిథులకు అల్పాహారవిందు యివ్వబడింది స్వ వి

పురపాలక సంఘాధ్యక్ష పదవీ నిర్వహణ బారం

విజయవాడలో తెన్నేటి విశ్వనాథంగారి ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

విజయవాడ, నవంబరు 2 'భారత ప్రధానమంత్రి పదవినైనా నిర్వహించి గౌరవంగా బయట పడవచ్చునేమోగాని, ఒక పురపాలక సంఘాధ్యక్షుడు గాపనిచేసే ప్రజల మన్ననల నందుకూ పదవినుండి విరమించటం చాలకష్టం పురపాలక సంఘాధ్యక్షునికి అధికారాలు తక్కువ, బాధ్యతలు మెండు, అది ఒక ముళ్ళ కిరీటము లాంటిది' అని తెన్నేటివిశ్వనాథంగారు మొన్ననిక్కడఅన్నారు మొన్న సాయంత్రం ఎజయవాడ కాస్మోపొలిటన్కాలేజి ఆవరణలో ఈ పురపాలక సంఘాధ్యక్ష పదవినుండి విరమించనున్న డాక్టరు తెన్నేటి వెంకటశేషాచలపతిరావుగారి గౌరవార్థం పౌరజనసమితివారు విందుచేశారు ఆ సందర్భసభకు అధ్యక్షత వహిస్తూ విశ్వనాథంగారు ఆవిధంగా అన్నారు

ప్రస్తుత పురపాలక సంఘాల చట్టం ప్రకారం నియమింపబడిన కమీషనర్లు ఎన్నికైన పురపాలక సంఘాధ్యక్షులు సమరసభావంతో లేకపోయినచో, ముఖ్యంగా కవున్సిలులో తన పార్టీకి తగినంత మెజారిటీ లేనప్పుడు, ఆఅధ్యక్షుడుపడే అగచాట్లు చెప్పనలవిగావు తగినంత మెజారిటీ లేకపోయినప్పటికీ, ప్రభుత్వం వ్యతిరేక పక్షానికి చెందనప్పటికి, సమర్థంగా నిర్వహించి ప్రజా మన్ననలందుకుని, యీనాడు యీవిధంగా గౌరవింపబడుతున్నందుకు డాక్టరు చలపతిరావుగారిని అభినందిస్తున్నాను అని విశ్వనాథంగారన్నారు

పాదర్తి సుందరమ్మగారు నీటిసమస్య ముఖ్యంగా ఆడవారిని కలవరపెడుతూంటుందని, చలపతిరావుగారు చైర్మన్ గా ఉన్నరోజులలో శాశ్వతంగానీటిక్షామం తొలగింపబడిందనీ, అన్నారు అయ్యంకి వెంకటరమణయ్య కర్ర పాటి సత్యనారాయణగార్లు గూడ ప్రసంగించారు వివిధసంస్థల తరిపున డాక్టరు చలపతిరావుగారికి అభినందన పత్రాలు సమర్పించబడ్డాయి

టి విజయరామయ్యగారు చలపతిరావుగారికి ఒక సువర్ణ పతకమును బహూకరించారు

చలపతిరావుగారు సన్మానాలకు సమాధానమిస్తూ నీటకొరతను తీర్చిన విషయంలో తమవంతుపని కొద్దిమాత్రమనన్నారు యీ విషయంలో విశేషకృషి చేసిన యింజనీర్లు తింబుమల్లారెడ్డి, యం సూర్యప్రకాశంగార్లకు పేర్కొనుట మామూలు ఆలశ్యంలేకుండా మంజూరు చేయించిన అప్పటి యీశాఖమంత్రి ఎ బి మెట్టేగారికి విజయవాడ పౌరులు కృతజ్ఞతా తెల్పవలెదన్నారు విందులో కొందరు పాతికవున్సిలర్లు, కొందరు క్రొత్తకవున్సిలర్లతో పాటు, పట్టణంలోని అధికారి అనధికార ప్రముఖులు అనేకులు పాల్గొన్నారు సి శేషాచలం, పప్పు సోమసుందరం, టి యస్ తిరుమూర్తి, యం కె సంబియార్, ఊటుకూరు ఉపేంద్రుడుగారలు సందేశాలను పంపించారు పౌరజన సమితి కార్యదర్శి అన్నవరపు సుబ్బారావుగారు వందనములు సమర్పించారు

కీ॥ శే॥ దంతులూరి గోపీచందుగారు

కాకినాడ, నవంబరు 3 రాజోలు తాలూకా కాంగ్రెసు కార్యదర్శి, ఆంధ్రపత్రిక విలేఖరి అయిన దంతులూరి గోపీచందుగారు, నిన్న సాయంకాలం కాకినాడ జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో హఠాత్తుగా మరణించారు హృద్రోగమే ఇందుకు కారణమైనట్లు తెలుస్తున్నది వీరి వయస్సు 55 సం॥ రాలు శివం, వారి స్వగ్రామమైన గుడిమెల్లంక గ్రామానికి పంపబడింది తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెసువారు, గోపీచందుగారి మృతికి సంతాపము ప్రకటిస్తు, వారి కుటుంబానికి తమ సానుభూతి తెలుపుచున్నారు

కీ, శే యల్లంరాజు సుదర్శనరావుగారు

గుడివాడ, నవంబరు 1 స్థానిక ప్రముఖుడు యల్లంరాజు సుదర్శనరావుగారు నిన్నమధ్యాహ్నం అకస్మాత్తుగా మరణించారు వారం రోజులనుంచీ రక్తపుపోటువల్ల బాధపడుతున్నారు వీరి వయస్సు 56 సంవత్సరములు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె కలరు వీరు 1932 నుంచి 1938 వరకు గుడివాడ పంచాయితీబోర్డు మెంబరుగాను, 1938 నుంచి 1948 వరకు పురపాలక సంఘసభ్యులుగను ఉన్నారు కొంతకాలం వైస్ చైర్మన్ గా కూడ వ్యవహరించారు పురపాలకసంఘానికి జరిగిన

చేనేత పరిశ్రమకు శాశ్వత రక్షణ ఏర్పాటు చేయడం అవసరం

అధికారతీర్మానంపై అసెంబ్లీచర్చ సందర్భంలో పలువురి సూచన

మద్రాసు, నవంబరు 4 చేనేతకు రంగు చీరెలు, అంచు ఎంచెలను కేటాయించాలని మద్రాసు ప్రభుత్వం ప్రతిపాదించిన తీర్మానంపై నేడు మద్రాసు అసెంబ్లీలో చర్చ ప్రారంభమైనప్పుడు రావు జగ్గారావుగారు తమ ఉపన్యాసాన్ని కొనసాగించి ముగించారు డి సీతారామయ్యగారు చేనేత పరిశ్రమను వృద్ధిచేసి, వ్యాపారాన్ని బాగు చెయ్యాలని కోరారు

ప్రగడ కోటయ్యగారు ప్రభుత్వ తీర్మానాన్ని బలపరుస్తు ఇట్లాచెప్పారు "ఈ తీర్మానం తెచ్చినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను పూర్వకాలంలో చేనేతవారే దేశావసరాలన్నీ తీరుస్తూ ఉండేవారు ఈ రోజుల్లో 1/3 దేశావసరాలను తీర్చడానికైనా వారికి అవకాశం లేకుండా ఉందదీనికి దేశపరిస్థితులలో మార్పు కారణం ఇదివరకు చేతినూలు దండిగా ఉండేది ఇప్పుడు చేనేతవారు మిల్లులపైనూలుకు ఆధారపడవలసివున్నది ప్రభుత్వ ఆధారాన్ని పొందిన మిల్లులవారు నూలు నేగాక బట్టలుగూడా ఉత్పత్తిచేస్తూ 2/3 భాగాలు దేశావసరాలనుతీరుస్తున్నారు ఈ రకంగా ఇంతమంది వృత్తిని మిల్లులు పగలగొట్టినవి మిల్లులకు, చేనేతవారికి సంతతి సంఘర్షణ ఏర్పడింది 1949 లో చేనేత పరిశ్రమను రక్షించుకు మార్గాలు విచారించ నియమింపబడిన సంఘం వారు కొన్ని సిఫార్సులు చేశారు అప్పుడు యేర్పాటుచేయబడిన ఉపసంఘంలో మిల్లు యజమానులకు ప్రాతినిధ్యం కాచ్చయింది వారు చేనేతవారికి ఏవో కొన్నిరకాలు ప్రత్యేకించారుగాని అందువల్లవాస్తవమైనలాభం జరుగలేదు అందుకే ఈ పొకర్యాన్ని పెంపొందించాలని కోరుతున్నాము"

"ఇప్పుడు చేనేతవారికి రక్షణ ఇవ్వాల్సి ఉంది నూలు సప్లయి చేసినంతమాత్రాన ఈసమస్య పరిష్కారంగాదు అందుకు తగిన మార్కెటును చూపించాలి దానికి కొన్ని రకాలను ప్రత్యేకించాలి ఇప్పటికి రెండుకోట్ల మందికి వృత్తిమాపిస్తున్న చేనేత పరిశ్రమ ఇంకెందరికో నిరుద్యోగులకు వృత్తి కల్పించగలదు పెట్టుబడిదారులు కార్మికులను తమ స్వప్రయోజనానికి వినియోగించుకుంటున్నందువల్ల వృద్ధి పొందుతున్న కమ్యునిజం గూడా ఈ ఏర్పాటువల్ల అరికట్టబడగలదు రంగు చీరెలు, అంచు పంచెలలోను చేనేతవారు ప్రత్యేకతను సంపాదించినందుకే ఈ రకాలను ప్రత్యేకించనుని కోరుతున్నారు చేనేతవారు తమ సప్లయి చేయగలరు 7 గజాలమంచి 8 గజాల వరకు రోజుకు 8 గంటల పని చేస్తే ఒక మగ్గం పైనుండి తయారు కాగలదు ఈ రంగా దేశంలో ఉన్న 29 లక్షల మగ్గాలపైన రూ,8000 లక్షల గజాల గుడ్డ ఉత్పత్తి కాగలదు ఐతే చక్కధరకు ప్రభుత్వం మిల్లునూలును సప్లయిచేయాల్సి ఉంటుంది"

మోటూరి హనుమంతరావు (కమ్యునిస్టు)గారు ఈ తీర్మానం చెయ్యడంతోనే గాక, దాన్ని అమలుచేసి, ప్రజల కొనుగోలు శక్తిని పెంచాలని కోరారు

డా॥ కె బి మీనన్ (సోషలిస్టు) గారు ఈ చర్య పూర్వమెన్నడో తీసుకొని ఉండాల్సినదన్నారు బ్రిటిషువారు వచ్చాక చేనేతకు దెబ్బతగిలి మిలులకు ఆదరణ పెంచినదనే చేనేత పరిశ్రమ వెంటనే ఆదరణ ఇచ్చి ప్రోత్సహించవలసిన భారం ప్రభుత్వంపై ఉన్నది ఇతర గృహపరిశ్రమలనుగూడా ప్రోత్సహించాలి కొనుక్కొనేవాణ్ణి ప్రభుత్వం మరచిపోరాదు ధరలు, వారికి అందుబాటులో ఉంచేట్టు చూడాలి అన్నారు

శ్రీ పంచాతిరంవెట్టి (కాంగ్రెసు) ఈ తీర్మానంపై సభలో వెల్లిరిసిన సహకార సామరస్యాలు ఇతర విషయాల్లోగూడా ఉండాలన్నారు

శ్రీయుతులు ఎం కల్యాణసుందరం, (కమ్యూనిస్టు) మిలులు సరకునంతా ప్రభుత్వం తీసుకోవాలన్నారు ప్రభుత్వ, స్థానికసంస్థల అవసరాలకు చేనేత గుడ్డనే వాడాలి, ఏటా రూ 2 కోట్లు చేనేతకు సహాయం చెయ్యాలి విదేశీ నూలుబట్టల దిగుమతులను నిషేధించాలన్నారు

టి పుణ్యాగం (స్వ) గారు కేంద్ర ప్రభుత్వం ఈ లక్ష్యానికి అంగీకరించకపోతే తమిళనాడు ప్రభుత్వం కేంద్రానికి సంబంధం లేకుండా విడిపోవాలన్నారు

కె సాంబమూర్తి గారు చేనేత వస్త్రాల విక్రయానికి తగు ఏర్పాట్లు చెయ్యాలన్నారు

ఉండాబత్తుల ఆంజనేయులు (కమ్యూనిస్టు) గారు మంత్రివర్గాలు మారినప్పుడల్లా విధానాలు మారుతూ దిన్నారు ఇతరవిధాలుగా ఏర్పడిన అసంతృప్తిని కప్పివేయడానికి ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ ఈ తీర్మానాన్ని [illegible] చేనేతవారికి [illegible] వారికి [illegible] చేయాలని [illegible] ఎప్పుడు [illegible] చేనేత పరిశ్రమ [illegible] ప్రభుత్వం [illegible] ఇవ్వాలి [illegible] ఎప్పుడు [illegible] ఆదరణ [illegible] ఇవ్వాలి [illegible] ఇవ్వాలి [illegible] ఇవ్వాలి